మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్
సోమవారం
07-10-2024
వెల. రూ.5
• సంపుటి : 8 • సంచిక: 287
పేజీలు : 8

Hyderabad | Karimnagar | Nizamabad | Nallagonda | Mahaboobnagar | Warangal | Khammam | Amaravathi | Tirupathi | Kurnool | Eluru | Visakhapatnam | Ananthapuramu | Kadapa

మీ పాత స్పీచ్‌లు
వైఫల్యాలను కప్పిపుచ్చలేవు..
10ఏళ్లలో మేకిన్ ఇండియా ఘోరంగా విఫలమైంది

గతేడాదితో పోలిస్తే.. ప్రస్తుతం నిత్యావసరాల ధరలు పెరిగాయి 7

ప్రజలకు ఆదాయం కంటే ఖర్చు రెట్టింపైంది

ప్రధాని మోదీపై ఖర్గే సంచలన వ్యాఖ్యలు

మురికి కూపమైన మూసీని ప్రక్షాళన చేస్తాం

ఎవరు అడ్డొచ్చినా ఆగదు..
సీఎం రేవంత్

తరాల తరబడి పేదలు మురికిలోనే జీవించాలా?

వారి జీవన విధానంలో మార్పు రావద్దా?

ఇళ్లు కోల్పోయేవారి బాధలు నాకు తెలియవా?

హరీశ్, కేటీఆర్, ఈటలను వారం రోజులు పేదల మధ్య ఉంచితే సమస్యలు అర్థమవుతాయి

రూ.లక్ష కోట్ల కాళేశ్వరం ఏమైందో చూశాం

నోటిఫికేషన్లు ఇచ్చి నియామకాల్ని విస్మరించారు

పది నెలల్లో 60 వేల నియామకాలు చేశాం

ముఖం చెల్లక కేసీఆర్ ఎక్కడున్నారో!: సీఎం

సీఎం చేతుల మీదుగా 1,635 మందికి నియామక పత్రాల అందజేత

నదుల పేర్లను ఎంతోమంది తమ పిల్లలకు పెట్టారు. చాలా మందికి గంగ, యమున, కావేరి పేర్లు ఉంటాయి. మూసీ పేరును ఏ తండ్రి అయినా తమ కుమార్తెకు పెట్టుకున్నారా? మూసీ అంటే మురికి కూపమనే పేరు స్థిరపడింది.. వందేళ్ల అనుభవం ఒకవైపు ఉంటే.. పదేళ్ల దుర్మార్గం ఒకవైపు ఉంది. విశ్వాసంతో ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని అందరం నిలబెట్టుకుందాం. తెలంగాణ ఉద్యమం అనే ముసుగు వల్ల కేసీఆర్ ఎన్నో ఏళ్లు గౌరవం పొందారు. మొన్నటి వరకు ఆయన పొందిన గౌరవం తెలంగాణ ఉద్యమం ఘనతే తప్ప ఆయన గొప్పతనం కాదు..
- సీఎం రేవంత్‌రెడ్డి

నక్సలిజంపై కేంద్రం ఉక్కుపాదం..

280 రోజుల్లో 202 మంది నక్సల్స్ హతం..

2026కి మావోయిస్టు రహితంగా భారత్

నేడు మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాలతో అమిత్ షా సమీక్ష

ఎనిమిది రాష్ట్రాల సీఎంలు, సీఎస్‌లు, డీజీపీలతో భేటీ

తెలంగాణ సీఎం రేవంత్, ఏపీ హోంమంత్రి అనిత హాజరు

న్యూఢిల్లీ, అక్టోబరు 6 : వామపక్ష తీవ్రవాదంపై కేంద్రం ఉక్కుపాదం మోపింది. 2026 మార్చి నాటికి భారత్‌ను వామపక్ష తీవ్రవాద రహిత దేశంగా ప్రకటిస్తామన్న కేంద్రం గత పదేళ్లలో నక్సల్స్ ఏరివేతే లక్ష్యంగా ఎన్నో ఆపరేషన్లు చేసింది. మావోయిస్టుల కుంచుకోటైన ఛత్తీస్‌గఢ్‌పై ప్రత్యేకంగా గురి పెట్టింది. నక్సలిజం వైపు ప్రజలు ఆకర్షితులు కాకుండా మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేసింది. జనజీవన స్రవంతిలో కలిసిన వారికి భారీగా నజరానాలు ప్రకటించింది. మావోయిస్టుల వల్ల నష్టపోయిన కుటుంబాలను అక్కున చేర్చుకుంది. అందులో భాగంగానే సెప్టెంబర్ 20న ఢిల్లీలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఛత్తీస్‌గఢ్‌కు చెందిన 55 మంది మావోయిస్టు బాధితులతో సమావేశం అయ్యారు. బాధితులు అమిత్ షా ఎదుట తమ గోడును వెళ్లబోసుకున్నారు. ఈ సందర్భంగా అమిత్ షా కీలక వ్యాఖ్యలు మిగతా 7లో...

భారత్‌కు ముయిజ్జు
ఐదు రోజుల పర్యటన..
నేడు ప్రధానితో సమావేశం 7

బీజేపీ రాష్ట్రాల్లో ఉచిత కరెంటు ఇస్తారా?
ఇస్తే మీ తరఫున ప్రచారం చేస్తా
ప్రధాని మోదీకి కేజ్రీవాల్ సవాల్ 7



చెన్నై మెరీనా బీచ్‌లో
విషాదం
చెన్నై ఎయిర్ షోలో అపశ్రుతి.. ఐదుగురి దుర్మరణం

100 మంది ఆస్పత్రి పాలు.. ఎండ వేడి, ఉక్కపోతతో సొమ్మసిల్లిన వైనం 7

ఆదివారం కావడంతో ఉదయం నుంచే ప్రదర్శనకు పోటెత్తిన జనం

15 లక్షల మందికి పైగా రావడంతో జనసంద్రంగా మారిన తీరం

మళ్లీ వీఆర్వోల సేవలు

ప్రతి రెవెన్యూ గ్రామానికి ఓ అధికారి

కొత్త చట్టం రాకముందే పునరుద్ధరణ

దేశానికి రోల్‌మోడల్‌గా రూపకల్పన

ఉద్యోగుల జాబ్ చార్టుకు కమిటీ

17 మంది అధికారులకు ఐఏఎస్ హోదా

మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లతో భేటీలో రెవెన్యూ మంత్రి వెల్లడి

హైదరాబాద్, అక్టోబరు 6 (మనం న్యూస్): రాష్ట్రంలో మళ్లీ వీఆర్వో, వీఆర్ఏల సేవలను వినియోగించుకోనున్నట్లు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. రెవెన్యూ వ్యవస్థను పూర్తిగా ప్రక్షాళన చేసి.. సామాన్యుడికి అందుబాటులో ఉండేలా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక రెవెన్యూ అధికారిని నియమిస్తామని, కొత్త రెవెన్యూ చట్టం రాకముందే దీనిపై తుది నిర్ణయం తీసుకుంటామని అన్నారు. ఆదివారం రాష్ట్రంలోని 272 మంది మిగతా 2లో...

ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశ

విద్యలో ప్రపంచంతో పోటీ పడదాం: డిప్యూటీ సీఎం

రాష్ట్రంలో యంగ్ ఇండియా సమీకృత గురుకుల పాఠశాలలు

20 అసెంబ్లీ నియోజకవర్గాల్లో పైలట్ ప్రాజెక్టుగా 20 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఏర్పాటు

దసరా ముందు రోజు భూమి పూజ

వచ్చే దసరాకు స్కూళ్ల నిర్మాణం పూర్తి: భట్టి విక్రమార్క

వివరాలు 2లో :

బ్యాక్‌లాగ్‌కు చెక్
ముందు స్కూల్ అసిస్టెంట్.. తర్వాత ఎస్జీటీల జాబితా

రెండిటికీ ఎంపికైతే వారికి స్కూల్ అసిస్టెంట్ కొలువు

ఎస్జీటీ పోస్టుకు రెండో స్థానంలో ఉన్న అభ్యర్థికి చాన్స్

టీచర్ పోస్టులకు ఎంపికైన అభ్యర్థుల తుది జాబితా నేడు

9న సీఎం రేవంత్ చేతుల మీదుగా నియామక పత్రాలు

వివరాలు 2లో

మాఫీపై తప్పుదారి పట్టిస్తున్నారు

50% రైతులకు కూడా రుణమాఫీ కాలేదు

సీఎం రేవంత్‌కు హరీశ్‌రావు లేఖ

యువత నిలదీయాలని పిలుపు

హైదరాబాద్, అక్టోబరు 6 (మనం న్యూస్): రుణమాఫీ విషయంలో తెలంగాణ రైతులతో పాటు యావత్ దేశాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తప్పుదారి పట్టించారని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. ఈ మేరకు ఆయన సీఎంకు బహిరంగ లేఖ రాశారు. రుణమాఫీకి సంబంధించి తాను సమాచార హక్కుచట్టం కింద గత నెల 25న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్వారా సేకరించిన వివరాలను పొందుపరిచారు. రాష్ట్రంలో లక్షలోపు రుణం ఉన్న రైతులు 5,74,137 మంది కాగా, కేవలం 2,99,445 మంది రైతులకు మాత్రమే రుణ మాఫీ జరిగిందన్నారు. అలాగే లక్ష నుంచి లక్షన్నర మధ్య రుణం ఉన్న రైతులు 2,62,341 మంది కాగా, ఇప్పటివరకు 1,30,915 మంది రైతులకే రుణమాఫీ అయిందన్నారు. ఎస్ బీఐ నుంచి అందిన డేటా ప్రకారం సుమారు 5.5లక్షల మంది రైతులుంటే, వారిలో సుమారు 50శాతం మందికి కూడా రుణమాఫీ కాలేదన్నారు. ఇతర మిగతా 2లో...

మూసీ ప్రక్షాళనపై మీ కార్యాచరణ ఏంటి?

వివరాలు 2లో

ఎఫ్టీఎల్ నిర్ధారించకుండా కూల్చివేతలా..?

రూ.1.50 లక్షల కోట్ల ప్రాజెక్టు కాంట్రాక్టు ఎవరికిచ్చారు

అఖిలపక్షం పెడితే చర్చకు సిద్ధం

సీఎం రేవంత్‌కు ఎంపీ ఈటల బహిరంగ లేఖ

మనం

Follow : @Manamnews

నేడు గాంధీభవన్‌కు మంత్రి తుమ్మల

'ముఖాముఖి'లో వినతులు స్వీకరించనున్న మంత్రి

టీపీసీసీ చీఫ్ మహేశ్‌కు 'అలయ్ బలయ్' ఆహ్వానం

హైదరాబాద్, అక్టోబరు 6 (మనం న్యూస్): గాంధీభవన్‌లో సోమవారం జరగనున్న 'మంత్రితో ముఖాముఖి' కార్యక్రమంలో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు.. పార్టీ నేతలు, కార్యకర్తలు, ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరించనున్నారు. ఉదయం 11 గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభం కానుంది. ప్రతి వారంలో బుధ, శుక్రవారాలు ఈ కార్యక్రమం నిర్వహించాలని టీపీసీసీ ప్రణాళిక సిద్ధం చేసింది. అయితే టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్‌గౌడ్ జిల్లా పర్యటనల నేపథ్యంలో గత బుధ, శుక్రవారాల్లో ఈ కార్యక్రమం జరగలేదు. దీంతో శుక్రవారం జరగాల్సిన కార్యక్రమాన్ని టీపీసీసీ సోమవారం నిర్వహిస్తోంది. ఈ నేపథ్యంలోనే.. మంత్రితో ముఖాముఖిలో పాల్గొని సమస్యలు పరిష్కరించుకోవాలని పార్టీ నేతలు, ప్రజలకు మహేశ్గౌడ్ పిలుపునిచ్చారు. విజయ దశమి సందర్భంగా ఈ నెల 13న నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో నిర్వహిస్తున్న అలయ్ బలయ్ కార్యక్రమానికి రావాలంటూ టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ ఆహ్వానించారు. ఈ మేరకు ఆదివారం మహేశ్ గౌడ్‌ను ఆయన నివాసంలో కలిసి దత్తాత్రేయ కుమార్తె విజయలక్ష్మి ఆహ్వాన పత్రం అందించారు.

మురికి కూపమైన మూసీని ప్రక్షాళన చేస్తాం

హైదరాబాద్, అక్టోబరు 6 (మనం న్యూస్): మూసీలో మురికిని తొలగించేందుకే ప్రక్షాళన కార్యక్రమం చేపట్టామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఎవరు అడ్డొచ్చినా ఇది ఆగదని స్పష్టం చేశారు. దీనిని అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నవారు.. ఏళ్ల తరబడి మూసీ మురికి కూపంలో జీవిస్తున్న వారి గురించి ఆలోచించాలన్నారు. మూసీ పరివాహక ప్రాంతాల్లో దుర్భర జీవితం గడుపుతున్న పేదల బాధలు అర్థం చేసుకోరా? తరాలన్నీ మూసీ మురికిలోనే జీవించాలా? వారి జీవన విధానంలో మార్పు రావద్దా? అని ప్రశ్నించారు. తాను జడ్‌పీటీసీ నుంచి ఇక్కడిదాకా వచ్చానని, పేదల మధ్యనే ఉంటూ.. వారి ఇబ్బందులు తెలుసుకోలేనా? అని అన్నారు. ఇల్లు కోల్పోయిన నిరుపేద కుటుంబాల బాధలు తనకు అర్థమవుతాయన్నారు. ఆదివారం.. రెసిడెన్షియల్ స్కూళ్ల ప్రిన్సిపాళ్లు, సివిల్, ఈఎన్సీ, మిషన్ భగీరథ, ప్రజారోగ్య, మునిసిపల్, గిరిజన సంక్షేమ, ఆర్‌అండ్‌బీ విభాగాలకు సంబంధించిన అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, అగ్రికల్చర్ ఆఫీసర్లు, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లు, లైబ్రేరియన్ పోస్టులకు ఎంపికైన 1,635 మందికి ప్రభుత్వం నియామక పత్రాలు అందజేసింది. ఈ సందర్భంగా ఆదివారం శిల్పకళా వేదికలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. 'గంగా, యమున, సరస్వతి, కావేరి వంటి నదుల పేర్లను మన ఆడబిడ్డలకు పెట్టుకుంటున్నాం. మూసీ నది కంపు కొడుతూ, విషం చిమ్ముతుంది కాబట్టే ఆపేరు ఎవరూ పెట్టుకోవడంలేదు. ఆ మూసీ మురికిని నేను ప్రక్షాళన చేయాలనుకుంటున్నా. ఇందులో యువ ఇంజనీర్లు భాగస్వామ్యమై ప్రపంచానికి ఆదర్శంగా తీర్చిదిద్దాలి. గతంలో ప్రాజెక్టులు కట్టినప్పుడు నిర్వాసితులు కాలేదా? మల్లన్నసాగర్ భూ నిర్వాసితులను కొట్టించారు కదా? మూసీ పరివాహక ప్రాంతాల్లో పదివేల కుటుంబాలున్నాయి. నిర్వాసితులను ఎలా ఆదుకోవాలో సలహా ఇవ్వండి. నష్ట పరిహారం ఎలా ఇద్దామో చెప్పండి. ఇప్పటికే గుడిసెల్లో ఉన్నవారిని డబుల్ బెడ్రూమ్ ఇళ్లల్లోకి తరలిస్తూ.. దారి ఖర్చులకు కూడా రూ.25 వేలు ఇస్తున్నాం. బఫర్ జోన్లో ఉన్నవారిని ఎలా ఆదుకోవాలన్న దానిపై ఆలోచిస్తున్నాం.

10 వేల కోట్లు ఖర్చు చేయగలిగితే..

నువ్వు(కేసీఆర్) రూ.7 లక్షల కోట్లు అప్పు చేసినవ్. రూ.5 వేల కోట్ల నుంచి రూ.10వేల కోట్లు మూసీలో ఉన్న పేదలకు ఖర్చు చేయగలిగితే.. వాళ్లకు ప్రభుత్వ స్థలాల్లో కాలనీ, అపార్టుమెంట్లు, మంచి ఇళ్లు కట్టించి, హాస్పిటల్, పాఠశాలలు, కాలేజీలు కట్టించవచ్చు. మీకు రూ.2 వేల కోట్ల విలువ చేసే వెయ్యికరాల ఫామ్హౌస్ ఉంది. మీ పార్టీ ఖాతాలో రూ. 1500 కోట్లు ఉన్నాయి. పార్టీ పెట్టినపుడు 15 రూపాయల్లేవు.. ఇప్పుడు ఇన్ని కోట్లు మీ ఖాతాలకు రావడానికి పేదోళ్ల త్యాగం కారణం కాదా? ఈ ప్రభుత్వం మనందరిది. ఉద్యోగాలు సాధించిన వారంతా బాధ్యతతో పనిచేయండి. మనం చేసే నిర్మాణం పూర్తయితే వాళ్లు చేసిన దోపిడీ అంతా ప్రజలకు తెలుస్తుందని.. ముందుకు సాగనియ్యకుండా ప్రయత్నం చేస్తున్నారు. బుల్డోజర్ నా మీదుగా పోవాలంటే.. నా మీదుగా పోవాలంటూ హరీశ్‌రావు, కేటీఆర్.. ఇలా అందరూ పోటీ పడుతున్నారు. మీకోసం ఎన్ని బుల్డోజర్లు కొనాలె? పైసలు యాడున్నయి? మూసీ అంచున ఉండే దోస్తులకు ఒకటే సూచన. హరీశ్, కేటీఆర్, రాజేందర్ ఎవరైనా వస్తే పట్టుకొని ఒక వారం రోజులు పేదోళ్ల మధ్యన ఉంచండి. వాళ్ల కష్టాలు తెలుస్తయి. వాళ్లకు ఏం మేలు చేయాలో అప్పుడు అర్థమవుతుంది. ఏం చేసినా తప్పుబట్టాలని, కాళ్ల మధ్య కట్టె పెట్టాలని కొంత మంది బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారు. మనం పైసలు పెట్టి పని చేస్తే.. తెలంగాణ బాగుపడితే.. గతంలో వాళ్లు చేసిన దోపిడీ ప్రజలకు అర్థమవుతుందని అన్నింటినీ అడ్డుకుంటున్నారు.

వందేళ్ల అనుభవం..!

వందేళ్ల అనుభవం ఓవైపు ఉంటే.. పదేళ్ల దుర్మార్గమైన అనుభవం మరోవైపు ఉంది. కాంగ్రెస్ పాలనకు, బీఆర్ఎస్ పాలనకు ఎంతో వ్యత్యాసం ఉంది. గత ప్రభుత్వం 2017లో నోటిఫికేషన్ ఇచ్చి ప్రిన్సిపాళ్లను, పీఈటీలను ఎందుకు నియమించలేదు? 2019 పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు తిరస్కరించిన వినోద్‌కుమార్‌కు, కవితకు ఆరు నెలలు తిరగకుండానే పదవులు కట్టబెట్టారు. వారి కుటుంబానికి ఒక నీతి, మన కుటుంబాలకు మరో నీతి ప్రదర్శించారు. ఇదే ఆ కుటుంబం రీతి. వివిధ శాఖల్లో కొన్ని ఉద్యోగాలకు 2017లో నోటిఫికేషన్ ఇస్తే.. మరి కొన్ని రెండేళ్ల కిందట నోటిఫికేషన్ ఇచ్చారు. కానీ, ఉద్యోగ నియామకాల గురించి మాత్రం పట్టించుకోలేదు. వివిధ న్యాయస్థానాల్లో కేసులుంటే వాటికి పరిష్కారం చూపించలేకపోయారు. కొందరు ఎనిమిదేళ్లు, మరికొందరు రెండేళ్లుగా నిరీక్షించి గత ప్రభుత్వంపై విశ్వాసం కోల్పోయారు. నేనిచ్చిన పిలుపుతో మీరంతా కాంగ్రెస్‌కు అండగా నిలబడ్డారు. విద్యార్థులు, నిరుద్యోగులు.. కాంగ్రెస్ కార్యకర్తల కన్నా ఎక్కువగా శ్రమించడం వల్లే 65 మంది ఎమ్మెల్యేలతో అధికారం చేపట్టాం. ఇచ్చిన మాట ప్రకారం.. పదేళ్లలో చేపట్టని నియామకాలకు పరిష్కారం చూపి పది నెలల్లో 60 వేల ఉద్యోగ నియామకాలు పూర్తిచేశాం. యువ ఇంజనీర్ల పర్యవేక్షణంలో 360 కి.మీ రీజనల్ రింగ్‌రోడ్డు, రేడియల్ రోడ్డు, ఫ్యూచర్ సిటీ, ఫార్మాసిటీ నిర్మాణం, మూసీ రివర్ డెవలప్‌మెంట్ ప్రంట్ ద్వారా పలు నిర్మాణాలు చేపట్టనున్నాం.

ముఖం చెల్లక ఆయనెక్కడున్నారో..?

ప్రతి ఒక్కరూ ముసుగు తొడుక్కుంటారు. ఆయనకు (కేసీఆర్ను ఉద్దేశించి) తెలంగాణ అనే ముసుగు.. రక్షణ కవచంలా కొంతకాలం ఉంది. ఉద్యమం కోసం మీరంతా చేతులెత్తి దండం పెట్టారు. అది వారి గొప్పతనం కాదు.. తెలంగాణ ఉద్యమం గొప్పతనం.. విద్యార్థులు, నిరుద్యోగుల త్యాగం. ఇవాళ ముసుగు తొలగిపోయింది కాబట్టి ముఖం చెల్లక ఆయన ఎక్కడున్నారో! భాక్రానంగల్ నుంచి నాగార్జునసాగర్, శ్రీశైలం, శ్రీరాంసాగర్ వరకు మొదటి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ సమయంలో కట్టిన ప్రాజెక్టులు ఎన్ని వర్షాలు పడినా, వరదలు, తుఫాన్లు, ఉప్పెనలు వచ్చినా.. చెక్కుచెదరలేదు. కాళేశ్వరం కడితే ఏం జరిగిందో చూశారు. కాళేశ్వరం కట్టిన వాళ్లను ఆదర్శంగా తీసుకుంటరా? గతంలో నిర్మించిన ప్రాజెక్టుల ఇంజనీర్లను ఆదర్శంగా తీసుకుంటరా? రూ.38 వేల కోట్ల అంచనాలున్న ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు.. పేరు మారి రూ.లక్షన్నర కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్టు అయింది. దానికి రూ.లక్ష కోట్లు చెల్లించారు. మూడో టీఎంసీకి ఇంకా పనులు పూర్తికాలేదు. ఇక మల్లన్నసాగర్లో రిజర్వాయర్ నిర్మించిన చోట భూమిలో వర్టికల్ చీలిక ఉందని జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా నిపుణులు చెబుతున్నారు. 50 టీఎంసీల నీళ్లు నింపినరోజు అది కుంగిపోయి భూకంపం వచ్చి ఊర్లకు ఊర్లు తుడిచిపెట్టుకుపోయే ప్రమాదం ఉందని చెప్పారు. గత ప్రభుత్వం 15 టీఎంసీల కంటే ఎక్కువ నీళ్లు నింపలేదు.

రాజేందరన్నా వాళ్లకు బానిసత్వం చూపించకు!

అంగి మారినా ఈటల రాజేందర్‌కు ఆ వాసన మాత్రం మారినట్లు కనబడటంలేదు. మంచి పనుల్లో ఆయన కలిసి వస్తారనుకున్నాం. మూసీపై ముందు రోజు హరీశ్, కేటీఆర్ మాట్లాడితే.. మరుసటిరోజు రాజేందర్ జిరాక్సు తెచ్చి మాట్లాడారు. కనీసం భాష అయినా మార్చుకో రాజేందరన్నా! ఇంకా వాళ్లకు బానిసత్వం చూపించాల్సిన అవసరంలేదు. వాళ్లు నిన్ను మెడలు పట్టి గెంటేసినప్పుడు తెలంగాణ సమాజం నీ పక్కన నిల్చున్నది. ఆ దొంగల పక్కన నిల్చోకు. తెలంగాణ ప్రజల పక్కన ఉండు. నేను ఢిల్లీకి వెళ్తున్నా. రేపు మోదీ దగ్గరకు వెళ్దాం.. సబర్మతి రివర్ ఫ్రంట్ కోసం 64 వేల కుటంబాలను ఆయన బయటకు పంపారు. రూ.25 వేల కోట్లు మూసీ రివర్ డెవలప్‌మెంట్ ప్రంట్ కోసం మోదీని అడుగుదాం. ఎందుకియ్యరు? మనం పన్ను కడతలేమా? సికింద్రాబాద్, మల్కాజిగిరి, చేవెళ్ల, మెదక్, అన్నీ మీరే గెలిస్తిరి. మీకు బాధ్యతలేదా?'' అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివ్వారెడ్డి, ధనసరి సీతక్క, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, కొండా సురేఖ, సీఎస్ శాంతికుమారి తదితరులు పాల్గొన్నారు.

మళ్లీ వీఆర్వోల సేవలు

మొదటి పేజీతరువాయి...

స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కల్లెక్టర్లు, డిప్యూటీ కల్లెక్టర్లతో ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీఐలో మంత్రి పొంగులేటి ముఖాముఖి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వం తొందరపాటు నిర్ణయాలతో రెవెన్యూ వ్యవస్థను భ్రష్టు పట్టించిందని, సామాన్యులకు రెవెన్యూ సేవలను దూరం చేసిందని ఆరోపించారు. మళ్లీ అలాంటి పరిస్థితి పునరావృతం కాకుండా ఉద్యోగులను, మేధావులను సంప్రదించి వారి సూచనలు, సలహాలు స్వీకరించామన్నారు. తెలంగాణ కొత్త రెవెన్యూ చట్టాన్ని దేశానికి రోల్ మోడల్‌గా ఉండేలా తీసుకువస్తున్నట్టు తెలిపారు. గత ప్రభుత్వం అమలు చేసిన ధరణితో ఎదురైన కష్టాల నుంచి విముక్తి కల్పించేలా దీనిని రూపొందిస్తున్నట్టు పేర్కొన్నారు. కొత్త చట్టానికి సంబంధించి నల్లగొండ జిల్లాలోని తిరుమలగిరి, రంగారెడ్డి జిల్లాలోని యాచారం మండలాల్లో పైలట్ ప్రాజెక్ట్ చేపడుతున్నట్లు చెప్పారు. ప్రభుత్వ భూముల రికార్డులు టాంపరింగ్‌కు గురికాకుండా డిజిటలైజేషన్ చేయనున్నట్టు ప్రకటించారు.

ఉద్యోగులందరికీ శిక్షణ..

కొత్తగా ఉద్యోగంలో చేరిన వారితోపాటు సర్వీసులో ఉన్న ప్రతి ఒక్కరికీ శిక్షణ ఇస్తామని మంత్రి పొంగులేటి చెప్పారు. ఉద్యోగులకు జాబ్ చార్ట్ రూపొందించాలని, దీనిపై కమిటీని ఏర్పాటు చేసి ఇతర రాష్ట్రాల్లోని విధానాలను అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. ఉద్యోగుల సంబంధించి పదోన్నతుల వంటి ఆర్థికేతర సమస్యలను తక్షణమే పరిష్కరిస్తామన్నారు. ఇక రాష్ట్రంలోని 33 జిల్లాల్లో సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ పోస్టులను కొత్తగా తీసుకువస్తామని, అలాగే 17 మంది సీనియర్ అదనపు కలెక్టర్ క్యాడర్ అధికారులకు ఐఏఎస్ హోదా కల్పించడానికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఎన్నికల సమయంలో బదిలీ అయిన తహసీల్దార్లను పూర్వ స్థానాలకు బదిలీ చేయడానికి దసరాలోపే నిర్ణయం తీసుకుంటామన్నారు. వాహనాల అద్దెలను ఈ నెలాఖరు వరకు 50 శాతం క్లియర్ చేస్తామన్నారు. గత ప్రభుత్వం మండలాలు, రెవెన్యూ డివిజన్లు, జిల్లాలను పెంచింది తప్ప.. అక్కడ మౌలిక సదుపాయాలు కల్పించలేదని మంత్రి ఆరోపించారు. దాదాపు 200 మండలాలకు సొంత భవనాలు లేవన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురుశెట్టి, తెలంగాణ స్టేట్ సివిల్ సర్వీసెస్ డిప్యూటీ కల్లెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు చంద్రమోహన్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి భాస్కర్‌రావు, డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు లచ్చిరెడ్డి, ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, ట్రిసా అధ్యక్షుడు వంగ రవీందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి గౌతమ్‌కుమార్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశ

హైదరాబాద్, అక్టోబరు 6 (మనం న్యూస్): ప్రపంచ స్థాయిలో పోటీ పడేలా తెలంగాణలో విద్యా వ్యవస్థను తీర్చిదిద్దుతామని, విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో కూడిన విద్య, సౌకర్యాలు కల్పిస్తామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం విద్యకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలోని అన్ని రకాల రెసిడెన్షియల్ స్కూళ్లను ఒకే గొడుగు కిందకు తీసుకువస్తున్నట్లు, వీటిని ఇకపై 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు'గా వ్యవహరిస్తామని పేర్కొన్నారు. 20 నుంచి 25 ఎకరాల విస్తీర్ణంలో ఈ క్యాంపస్‌లు ఏర్పాటు చేస్తామని, ఇందుకోసం రూ.5000 కోట్లు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. ఆదివారం సచివాలయంలో యంగ్ ఇండియా స్కూళ్లకు సంబంధించిన వివరాలను వీడియో ప్రజెంటేషన్ ద్వారా మీడియాకు వివరించారు. కార్యక్రమాన్ని ఇదే వేదిక నుంచి ఆరంభిస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, సీఎస్ శాంతికుమారి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ప్రస్తుతం విడివిడిగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ రెసిడెన్షియల్ స్కూళ్లు ఇకపై ఒకే క్యాంప్సలో ఉంటాయని చెప్పారు. దీనివల్ల సమాజంలోని అన్ని వర్గాల పిల్లలు ఒకేచోట ఉండి విద్యాభ్యాసం చేస్తారన్నారు. యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్లను పైలట్ ప్రాజెక్టుగా ముందు 20 అసెంబ్లీ నియోజకవర్గాల్లో మొదలుపెడుతున్నామని, ఈ దసరా ముందురోజు భూమి పూజ చేసి.. వచ్చే దసరా నాటికి వాటిని ప్రారంభిస్తామని చెప్పారు. ఈ స్కూళ్లు దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తాయని ధీమా వ్యక్తం చేశారు. ప్రస్తుతం కొడంగల్, మధిర, హుస్నాబాద్, నల్లగొండ, హుజూర్నగర్, మంథని, ములుగు, పాలేరు, ఖమ్మం, వరంగల్, కొల్లాపూర్, అందోల్, చాంద్రాయణగుట్ట, మంచిర్యాల, భూపాలపల్లి, స్టేషన్ ఘన్పూర్, అచ్చంపేట, తిరుమలగిరి, తుంగతుర్తి నియోజక వర్గాల్లో తొలిదశ పనులు మొదలవుతాయని భట్టి విక్రమార్క వివరించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ తాము చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రంలోని 6.29 లక్షల మంది విద్యార్థులు లబ్ధిపొందుతారన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణలోని పాఠశాలల స్థితిగతులు మార్చేందుకు ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణం చేపడుతున్నామన్నారు.

బ్యాక్‌లాగ్‌కు చెక్

హైదరాబాద్, అక్టోబరు 6 (మనం న్యూస్): రాష్ట్రంలో ఉపాధ్యాయ పోస్టులకు ఎంపికైన అభ్యర్థుల జాబితాను సోమవారం ప్రకటించాలని అధికారులు భావిస్తున్నారు. ఈ ప్రక్రియలో 'బ్యాక్‌లాగ్'కు అవకాశం లేకుండా చర్యలు తీసుకుంటున్నారు. ఈ నెల 9న ఎల్బీ స్టేడియంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేయనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం 11,062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి డీఎస్సీ నిర్వహించి, ఫలితాలను ప్రకటించిన సంగతి తెలిసిందే. సర్టిఫికెట్ల పరిశీలనకు 1:3 నిష్పత్తిలో అభ్యర్థులను ఎంపిక చేసి.. ఆదివారంతో ఆ ప్రక్రియను దాదాపు పూర్తి చేశారు. అనంతరం 1:1 నిష్పత్తిలో అభ్యర్థులను ఎంపిక చేయడంపై అధికారులు దృష్టి పెట్టారు. మొదట స్కూల్ అసిస్టెంట్, తర్వాత ఎస్జీటీ అభ్యర్థుల జాబితాను ప్రకటించే అవకాశం ఉంది. దీనివల్ల ఒక అభ్యర్థి ఒకటి కంటే ఎక్కువ పోస్టులకు ఎంపిక కాకుండా చూడవచ్చని భావిస్తున్నారు. ఎవరైనా రెండు పోస్టులకూ ఎంపికైతే.. స్కూల్ అసిస్టెంట్ పోస్టు ఇచ్చి.. ఎస్జీటీ జాబితా నుంచి ఆ అభ్యర్థి పేరును తొలగిస్తారు. ఎస్జీటీ పోస్టుకు రెండో స్థానంలో ఉన్న అభ్యర్థిని ఎంపిక చేస్తారు. దీనివల్ల బ్యాక్‌లాగ్ (పోస్టులు భర్తీ కాకుండా మిగిలిపోవడం) లేకుండా చూడవచ్చని అధికారులు భావిస్తున్నారు. అభ్యర్థుల జాబితా సిద్ధమైన తర్వాత వారికి ఈ నెల 8న ఈ-మెయిల్, ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చే అవకాశం ఉంది. వారు ఈ నెల 9న ఎల్బీ స్టేడియంకు రావాల్సి ఉంటుంది. అక్కడ 33 జిల్లాల వారీగా ప్రత్యేక కౌంటర్లలో నియామక పత్రాలు అందించనున్నారు. 9న సాయంత్రం 4 గంటలకు జరిగే ఈ కార్యక్రమ ఏర్పాట్లపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి సంబంధిత కార్యదర్శులు, జిల్లా కలెక్టర్లతో ఆదివారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. దాదాపు పదివేలకు పైగా ఉపాధ్యాయ అభ్యర్థులకు నియామక పత్రాలు జారీ చేస్తామన్నారు. ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలనను ఆయా జిల్లా కలెక్టర్లు పూర్తి చేశారన్నారు. సోమవారం సాయంత్రంలోగా తుది జాబితాను పాఠశాల విద్యా కమిషనర్ జిల్లా కలెక్టర్లకు అందజేస్తారన్నారు. ఎంపికైన అభ్యర్థులు 9న మధ్యాహ్నం 2 గంటల్లోపే ఎల్బీ స్టేడియంకు చేరుకోవాల్సి ఉంటుందన్నారు. వారిని హైదరాబాద్ తీసుకొచ్చేందుకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలని, ప్రతి బస్సులో ఒక పోలీసు కానిస్టేబుల్, సమన్వయ అధికారిని నియమించాలని ఆదేశించారు. అభ్యర్థులతో పాటు వారి కుటుంబ సభ్యులూ వచ్చే అవకాశం ఉన్నందున తగు ఏర్పాట్లు చేయాలన్నారు. అభ్యర్థులను ఎల్బీ స్టేడియం సమీపంలోనే దించేందుకు, బస్సుల పార్కింగ్‌కు ఏర్పాట్లు చేయాలని సూచించారు. టెలికాన్ఫరెన్స్‌లో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం, హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్, అడిషనల్ డీజీ మహేశ్ భగవత్, రోడ్లు భవనాల శాఖ ప్రత్యేక కార్యదర్శి హరిచందన, పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ వెంకట నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాఫీపై తప్పుదారి పట్టిస్తున్నారు

మొదటి పేజీతరువాయి...

బ్యాంకులకూ దాదాపు ఇలాంటి పరిస్థితులు ఉండే అవకాశం ఉందన్నారు. 2లక్షలకు పైనున్న రుణాలను రైతులు చెల్లించిన తరువాత మాఫీ చేస్తామని ప్రకటించారన్నారు. చాలా మంది రైతులు ఈ మొత్తాన్ని చెల్లించారని, అయినప్పటికీ ఎస్బిఐ నివేదిక ప్రకారం రుణమాఫీ జరగలేదన్నారు. చాలా మంది రైతులు ముఖ్యమంత్రి మాటలను నమ్మి వారి పంట రుణం మాఫీకి అర్హులు కావడానికి ప్రైవేటు రుణాలను అధిక వడ్డీకి తీసుకున్నారని ఆ లేఖలో పేర్కొన్నారు. పంట రుణమాఫీకి 31 విభిన్న షరతులను పెట్టి చాలా మంది రైతులను అర్హత కోల్పోయేలా చేశారని ఆయన ఆరోపించారు. రుణమాఫీ చేసినట్లు దేశం మొత్తం తప్పుడు ప్రచారం చేసే ముందు, రైతులకు ఇచ్చిన మాఫీ హామీని పూర్తి చేయాలని సీఎంను హరీశ్ డిమాండ్ చేశారు. అలాగే పంట రుణానికి సంబంధించి తెలంగాణ ప్రజలను తప్పుదారి పట్టించే విధంగా మాట్లాడటం దురదృష్టకరమన్నారు. 6 గ్యారెంటీలతోపాటు రైతు డిక్లరేషన్, యూత్ డిక్లరేషన్, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బీసీ డిక్లరేషన్లపై కాంగ్రెస్ నేతలను ఎక్కడికక్కడ నిలదీయాలంటూ ఎక్స్ వేదికగా పిలుపునిచ్చారు.

రైతుల మృతికి రేవంతే కారణం: కేటీఆర్

ఒకేరోజు ముగ్గురు అన్నదాతలు బలి కావడానికి రేవంత్ సర్కారే కారణమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. దసరా పండుగవేళ వ్యవసాయాన్ని దండుగలా మార్చిన రేవంత్‌కు రైతన్నల చేతిలో దండన తప్పదంటూ ఎక్స్ వేదికగా ఆయన విమర్శించారు.

మూసీ ప్రక్షాళనపై మీ కార్యాచరణ ఏంటి?

హైదరాబాద్, అక్టోబరు 6 (మనం న్యూస్): మూసీ ప్రక్షాళన అంశంలో ప్రభుత్వ కార్యాచరణ ఏమిటో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పాలని బీజేపీ నేత, మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు. రూ.1.50 లక్షల కోట్ల మూసీ ప్రక్షాళన ప్రాజెక్టు కాంట్రాక్ట్ ఎవరికి ఇచ్చారని, ఎఫ్టీఎల్ నిర్ధారించకుండా కూల్చివేతలు చేపట్టడం ఏమిటని ప్రశ్నించారు. అసలు మూసీ ప్రక్షాళనకు డీపీఆర్ ఉందా? అని నిలదీశారు. మూసీ ప్రక్షాళన అంశంపై ముఖ్యమంత్రి అధ్యక్షతన అఖిలపక్ష సమావేశం ఎక్కడ పెట్టినా చర్చకు సిద్ధమని ఈటల పేర్కొన్నారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డికి ఆయన ఆదివారం ఓ బహిరంగ లేఖ రాశారు. ప్రభుత్వ చర్యలతో ఇళ్లు కోల్పోతున్న వారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు ఏం చేశారని, రూ.కోట్ల విలువైన ఇంటిని కూలగొట్టి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వడం ఏంటని ఆ లేఖలో ప్రశ్నించారు. సబర్మతి నది ప్రక్షాళనకు రూ.2 వేల కోట్లు, నమోగంగ ప్రాజెక్ట్‌కు 12 ఏళ్లలో రూ.22వేల కోట్లు ఖర్చుపెడితే మూసీ ప్రక్షాళనకు లక్షా 50 వేల కోట్లు ఎందుకు ఖర్చు అవుతున్నాయి? అని ఈటల అడిగారు. పట్టా భూముల్లో ఇల్లు కట్టుకున్నవారికి ప్రత్యామ్నాయం ఏం చూపిస్తారో ప్రకటించాలని డిమాండ్ చేశారు. కూల్చివేతల కంటే ముందు హైదరాబాద్లో ఉన్న చెరువులను శుభ్రం చేయాలని సూచించారు. 40 ఏళ్ల క్రితం ప్రభుత్వ ఇచ్చిన పట్టా భూముల్లో, ప్రభుత్వం అనుమతించిన లేఅవుట్‌లలో ఇల్లు కట్టుకున్న నిరుపేదలను కూల్చివేతలతో భయపెట్టడాన్ని వ్యతిరేకిస్తున్నానని పేర్కొన్నారు. ప్రభుత్వం ఇస్తోన్న నోటీసులు ప్రజల కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయని వాపోయారు. ముఖ్యమంత్రికి అపరిమిత అధికారాలు లేవనే విషయాన్ని గుర్తుంచుకోవాలని, చట్టం, రాజ్యాంగం ప్రకారం వ్యవహరించాలని హితవు పలికారు. ఫణిగిరి కాలనీ, మారుతీ నగర్, చైతన్యపురి, ప్రజయ్ ఇంజనీరింగ్ సిండికేట్ లాంటి ప్రాంత వాసులతో తాను స్వయంగా మాట్లాడానని ఈటల తెలిపారు. ఇల్లు కోల్పోయిన వారి ఆవేదనను చెబుతున్న నేతలను ముఖ్యమంత్రి కాలకేయులతో పోల్చడం ఏంటని మండిపడ్డారు.

మడైలయ్య(మడివేలు మాచిదేవ)జాతర మహోత్సవం

- పాల్గొన్న నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ ఎంసి కోటిరెడ్డి

తిరుమలగిరి(సాగర్)అక్టోబర్ 6(మనం న్యూస్) : మండల కేంద్రం లో రజకుల సంఘం ఆధ్వర్యంలో వారి కుల దైవమైన మడైలయ్య (మడి వేలు మాచిదేవ)జాతర మహోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించా రు. రజక సంఘం ఆహ్వానం మేరకు ఉమ్మడి నల్గొండ జిల్లా ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి మడైలయ్య(మడివేలు మాచిదేవ) జాతర మహోత్సవములో ము ఖ్యఅతిథిగా పాల్గొని రజక సంఘం నాయకులు మరియు మహిళలతో కలి సి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాలలో కులదైవాలను, గ్రామ దేవతలను పూజించడం వలన ప్రజలు పాడి పంటలతో, ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో అనుముల మండల మాజీ ఎంపీపీ అల్లిపెద్దిరాజు యాద వ్, మండల మాజీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బి.వి.రమణ రాజు, మండల టిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నాగేండ్ల వెంకట్ రెడ్డి, మాజీ వార్డు మెం బర్ మహేశ్వరం రాంబాబు, పేరం వెంకటయ్య, రజక సంఘం నాయకులు

పాతనబోయిన భాస్కర్, పాతనబోయిన చంద్రయ్య, పాతనబోయిన చిన్న పుల్లయ్య, పాతనబోయిన వనమాలు, నాంపల్లి సైదులు, పాతనబోయిన సురేష్, మునగాల రంగయ్య, మునగాల రాంబాబు, మునగాల నాగేశ్వ రరావు, పాతనబోయిన శ్రీను, జూపల్లి ప్రశాంత్, పాతనబోయిన రమేష్,

పాతనబోయిన నరేష్, రజక సంఘం మహిళ నాయకురాలు ఎల్లమ్మ, నాగ మ్మ, లలిత,మరియు రజక సంఘం యువతీ, యువకులు, గ్రామస్తు లు, తదితరులు పాల్గొన్నారు.

బెల్ట్ షాప్‌లను నిర్మూలిద్దాం

- గ్రామాలను అభివృద్ధి చేద్దాం
- కొరిమి ఓంకారము

చండూరు,అక్టోబర్ 06(మనం న్యూస్) : మునుగోడు శాసన సభ్యు లు కోమటి రెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ఆదేశానుసారం ఆదివారం చండూరు మండలం గోళ్లగూడెం గ్రామంలో కొరిమి ఓంకారము మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఆధ్వర్యంలో గ్రామాభివృ ద్ధి కమిటి నియమించడం జరిగింది. ఈ కమిటీలో అన్ని వయసుల వారిని అందులో అయిదుగురు మహిళలతో కలిసి మొత్తం పదిహేను మందితో క మిటీ నియమించడం జరిగింది. ఈ సందర్భంగా పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ గ్రామంలో బెల్ట్ షాపు లు,గంజాయి, ఇతర మత్తు పదార్థ ములు వాడకుండా మరియు అమ్మకు ండా కమిటి సభ్యులు గ్రామస్థులకు అవగాహన కల్పిస్తూ గ్రామాభివృద్ధికి సహకరించాలని కోరారు. ఇట్టి కార్య క్రమం లో గ్రామ తాజా మాజీ సర్పం చ్ లు సాపిడి రాములు, అబ్బన బో యిన లింగయ్య, మాజీ ఎంపీటీసీ ఇరి గి రాజ్, మాజి సర్పంచ్ లు భూత రాజ్ ఆంజనేయులు, బొమ్మర బోయి న సైదులు, కావలి ఆంజనేయులు, త దితరులు మరియు గ్రామస్తులు పాలొ గ్నారు.

సెమీఫైనల్స్‌కు చేరిన అండర్ 17 బాలుర ఉమ్మడి నల్గొండ జిల్లా బాలుర ఫుట్‌బాల్ టీం

- రాణించిన కాజా అన్వర్ ,వెంకట సాయిలు

నల్లగొండ, అక్టోబర్ 06(మనం న్యూస్) : భద్రాద్రి కొత్తగూడెం లో జరుగుతున్న స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 17 రాష్ట్రస్థాయి ఫుట్బాల్ పోటీల్లో నల్గొండ జిల్లా ఫుట్బాల్ టీం సెమీఫైనల్ కు చేరిందని క్లబ్ కోచ్ మద్ది కరుణాకర్ తెలిపారు. ఈరోజు రెండు మ్యాచ్‌లు జరగగా మొదటి మ్యాచ్‌లో మహబూబ్నగర్ జట్టుపై ఖాజాఅన్వర్ (చత్రపతి శివాజీ ఫుట్బా ల్‌క్లబ్) సాధించిన ఒక గోల్ తో 1-1 స్కోర్ తో డ్రా చేసుకోగా, 2వ మాచ్ లో ఆదిలాబాద్ పై రాచూరి వెంకట సాయి(చత్రపతి శివాజీ ఫుట్బాల్‌క్లబ్) సాధించిన 3 గోల్స్ తో గ్రూప్ విన్న ర్స్ గా సెమీఫైనల్ కు చేరుకున్నదని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు జిల్లా జట్టుకు శుభాకాంక్షలు తెలిపా రు. లీగ్ దశలో నల్గొండ టీం నాలుగు మ్యాచ్లు ఆడి. 2మాచ్ లు డ్రా చేసు కొని 2 మ్యాచ్ లు విజయం సాధించి గ్రూప్ విజేత గా 6పాయింట్లు సాధి ంచి సెమీ ఫైనల్ కు చేరుకున్నదని దీంట్లో రాచూరి వెంకటసాయి-6 గో ల్స్ సాధించగా ఖజా అన్వర్-1 గోల్ సాధించారని తెలిపారు.

ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల వల్ల బీసీలకు తీరని అన్యాయం

- 6 శాతం ఉన్నోళ్లకు 10 శాతం రిజర్వేషన్లా.?
- 55% ఉన్నోళ్ళకు 27% రిజర్వేష్లన్లా ?? ఇదెక్కడి న్యాయం
- కట్టెకోలు దీపెందర్

నల్లగొండ,అక్టోబర్ 06(మనం న్యూస్) : తెలంగాణ రాష్ట్రంలో ఈడబ్ల్యూఎస్ రిజ ర్వేషన్ల అమలు వల్ల బీసీ,ఎస్సీ,ఎస్టీ లకు తీవ్ర అన్యాయం జరుగుతుందని బీసీ యువజన సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోలు దీపెందర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం నల్గొండ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం సందర్భంగా కట్టెకోలు దీపెందర్ మాట్లాడుతూ గత రెండు రోజుల క్రితం ప్రకటించిన డీఎస్సీ ఫలితా లలో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తంచేశారు. ఈడబ్ల్యూఎస్ అంటే ఉన్నత కులాల్లో ఆర్థిక వెనుకబాటు ఆధారంగా విద్య ఉద్యోగాలలో వీరికి మొత్తంగా ఉద్యోగాలలో 10శాతం రిజర్వేషన్లు ఇస్తున్నారని సమాజంలో 6శాతం ఉన్న వారికి 10శాతం రిజర్వేషన్లు ఇవ్వడం బీసీలను నట్టేట ముంచే చర్య అన్నారు. ఈడబ్ల్యూఎస్ రిజ ర్వేషన్ల కారణంగా అర్హత ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు అవకాశాలు కోల్పోతున్నారని ఆగ్రహంవ్యక్తం చేశారు. సమాజంలో 60 శాతానికి పైగా ఉన్న బీసీలకు కేవలం 27 శాతం మాత్రమే రిజర్వేషన్లు కల్పించడం అగ్రవర్ణాల పరిపాలనకు నిదర్శనమన్నారు. ము ఖ్యమంత్రి తక్షణమే పున పరిశీలించి తెలంగాణ రాష్ట్రంలో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల ప్రక్రి యను అగ్రవర్ణాల జనాభా శాతంలో ఉన్న సరైన పేదలకె అమలు జరిగేలా ప్రణాలికను సిద్ధం చేసిన తర్వాతే రాష్ట్రంలో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు అమలుచేయాలని డిమాండ్ చేశారు. మొన్న ఈడబ్ల్యూఎస్ కోటాలో ఉద్యోగాలు పొందిన అభ్యర్థుల ఆదాయ వివరా లపై విచారణ జరిపించి తగుచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికయినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీల జనాభా దామాషా ప్రకారం విద్యా ఉద్యోగ రాజకీయ రంగాలలో 60 శాతం రిజర్వేషన్లు ప్రకటించినప్పుడే బీసీలకు న్యాయం జరుగుతుందన్నా రు.ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ యలిజాల వెంకటేశ్వర్లు, నియోజకవర్గ అధ్యక్షుడు బోళ్ల నాగరాజు, ఉపాధ్యక్షుడు వనం వెంకటేశ్వర్లు, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలలో బెల్ట్ షాపులు నడవకుండా చూడాలి

- గ్రామ అభివృద్ధికి పది లక్షలు నజరానా
- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

మునుగోడు,అక్టోబర్ 06(మనం న్యూస్) : మండలంలోని రావిగూడెం గ్రామంలో బెల్ట్ షాపులు నిర్మూలించినందుకు కమిటీ సభ్యులను ఆదివారం రోజున ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో సన్మానించి అభినందనలు తెలిపారు. వెంటనే గ్రామ అభివృద్ధికి పది లక్షల నిధులు మంజూరు చేశారు.ఈ సందర్భంగా మాటా డుతూ. బెల్ట్ షాపులను నిర్మూలించిన కమిటీ మెంబర్లైన మహిళల అభిప్రాయాన్ని అడిగి తెలుసుకున్నారు మీరు తీసుకున్న బెల్ట్ షాపుల నిర్మూలన నిర్ణయం వల్ల ప్రతిరోజు ఉద యం నుండి సాయంత్రం వరకు పనిచేసుకుంటున్నారని తాగుడు జోలికే వెళ్లట్లేదని ఆనం దం వ్యక్తం చేశారు. గ్రామాలలో ఎక్కడ పడితే అక్కడ బెల్ట్ షాపులు ఉండడంవల్ల యువత మద్యానికి బానిసై చెడు వైపు వెళ్తున్నారని కుటుంబాలు ఆర్థికంగా చితికి పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎట్టి పరిస్థితులలో బెల్ట్ షాపులు మూసివేయాల్సిందనని అన్నా రు. ఈ కార్యక్రమంలో. మండల అధ్యక్షుడు బీమనపల్లి సైదులు, మాజీ సర్పంచులు, మి

ర్యాల వెంకటేశ్వర్లు, జాల వెంకటేశ్వర్లు, గుర్రం వెంకటయ్య, వరికుప్పల వెంకన్న, తీగల స్వామి, ఉడుత శ్రవణ్, మహిళలు, వరికుప్పల మంగమ్మ, యంపల్ల పారిజాత, తీగల లిం గమ్మ,గుర్రం పారిజాత,గ్రామ పెద్దలు,నాయకులు,యువకులు,తదితరులు,పాల్గొన్నారు.

ఘనంగా ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు

మిర్యాలగూడ,అక్టోబర్ 06 (మనం న్యూస్) : విజయదశమి ఉత్సవంతో ఆరంభ మైన వేడుకల్లో వందలాదిమంది స్వయం సేవకులు పాల్గొని భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎన్ఎస్పి క్యాంపు మైదానంలో ఏర్పాటు చేసిన విజయదశమి ఉత్సవంలో తెల ంగాణ ప్రాంత కార్యకారిణి సదస్సులో రాంపల్లి మల్లికార్జున్ మాట్లాడుతూ రాష్ట్రీయ స్వ యంసేవక్ సంఘ్ ఆవిర్భవించి వందేళ్లలోకి అడుగుడిన సందర్భంగా సంవత్సర కాలం పాటు శతాబ్ది ఉత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. నూరేళ్ల కాలంలో ఎన్నో కీలక ఘట్టాలలో పాలుపంచుకున్న ఆర్ఎస్ఎస్ లక్షలాదిమంది స్వయం సేవకులను తయారు చేయడం గొప్ప విషయం అన్నారు. 44 అనుబంధ సంఘాలతో కార్యకలాపాలు నిర్వహి స్తున్న సంఘ్ జీవన విధానం బలోపేతం చేసిందన్నారు. వివిధ విభాగాల్లో పని చేస్తున్న వారిని ఏకం చేసి దేశభక్తిని నింపిందన్నారు. ధర్మ సంరక్షణ, వ్యక్తి నిర్మాణంలో సంఘ్ పరివార్ సఫలీకృతమైందన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన నల్గొండ విభాగ్ సహసంఘ్ చాలక్ ఇటికాల కృష్ణయ్య మాట్లాడుతూ లక్షలాది మంది స్వయం సేవకులతో ప్రపంచ లోనే అతిపెద్ద శక్తిగా ఆర్ఎస్ఎస్ అవతరించిందన్నారు. దేశంలో విపత్కర పరిస్థితుల్లో స్వయం సేవకులు సేవలు అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రేపాల అంతయ్య, గూడూరు శ్రీనివాసరావు, చెరుకుపల్లి కరుణాకర్, బంటు జనార్ధన్, అక్కినపల్లి సుధాకర్, నక్క నాగరాజు, రాయపూడి జగన్మోహన్ రావు, డాక్టర్ నాగేందర్, చిల్లంచర్ల అభి, తల్లం అశోక్, ప్రీతం రాజు, హనుమంత రెడ్డి, సత్యప్రసాద్, వెంకటేశ్వర్లు, తదితరులు పా ల్గొన్నారు.

శ్రీ లలిత త్రిపుర సుందరి దేవి అవతారంలో దుర్గాదేవి

- 12వ వార్షికోత్సవ సందర్భంగా వైభవంగా మహా కుంభమేళా

నేరేడుచర్ల,అక్టోబర్ 06(మనం న్యూస్) : నేరేడుచర్ల శ్రీ విజయదుర్గ దేవి ఆలయం, శ్రీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర ఆలయాలలో దసరా వేడుకలు అత్యంత భక్తి పరవశంతో ఘనంగా నిర్వహిస్తున్నారు. దుర్గా శరన్నవరాత్రి ఉత్సవాలలో ఆదివారం శ్రీ లలితా త్రిపు ర సుందరి దేవి అవతారంలోకనకదుర్గమ్మ భక్తులకు దర్శనమిచ్చారు. వేద పండితులు ములుగు శ్రీనివాసచార్యులు, శివయ్య శాస్త్రి త్రికాల పూజలు, మహాన్యాస పూర్వక రుద్రా భిషేకం, ప్రత్యేక పూజలు కుంకుమార్చనలు నిర్వహించారు. శ్రీ విజయ దుర్గ దేవి ఆల యం 12 వ వార్షికోత్సవం సందర్భంగా ఆలయంలో మహా కుంభాభిషేకం నిర్వహించా రు. మహిళా భక్తులు ప్రధాన సెంటర్ నుండి కలశాలతో ఊరేగింపుగా ఆలయానికి చేరు కొని వేదమంత్రాలు నడుమ మహా కుంభమేళ నిర్వహించారు. మహిళా భక్తులు అధిక సం ఖ్యలో పాల్గొని ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో కుటుంబాలు బాగుండాలని అ మ్మవారిని వేడుకుంటూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు వారికి

శాలువాలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమాలలో ఆలయ చైర్మన్ కొనతం ఆదిరెడ్డి, కొనతం చిన్న వెంకటరెడ్డి, రాచకొండ రామకోటేశ్వరరావు, నాగండ్ల శ్రీధర్, ఆకారపు వెంకటేశ్వర్లు, సూరిబాబు, కోనతం కృష్ణారెడ్డి, మెట్టు వేణుగోపాల్ రెడ్డి,నోముల మల్లేశ ం,యామిని వీరయ్య, కట్ట గణేష్ రెడ్డి, భరత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రైతు రుణమాఫీ రైతుబంధు పూర్తిస్థాయిలో అమలు చేయాలి

నేరేడుచర్ల, అక్టోబర్ 06 (మనం న్యూస్) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల వాగా నంలో రైతులకు ఇచ్చిన రెండు లక్షల రుణ మాఫీ ని పూర్తిస్థాయిలో అమలు జరిపి రైతుబంధు నగ దును వెంటనే రైతుల ఖాతాలో జమ చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి శేఖర్ రావు డిమాండ్ చేశారు.నేరేడుచర్ల పట్టణ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లా డుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను వెంటనే అమలు చేయాలని కొత్త రేషన్ కార్డులు ఇ వ్వాలని అర్హులైన వారంద రికీ కొత్త పెన్షన్లు ఇవ్వాలని, పేదలకు ఇంటి స్థలాలు ఇంటి నిర్మాణం చేసి ఇవ్వాలని ఆయన కోరారు. నిరుద్యోగ భృతి ఇచ్చి నిరుద్యోగులకు అండగా నిలవాలని అన్నారు. నేరే డుచర్ల మున్సిపాలిటీ పరిధిలో ప్రజా సమస్యలపై రానున్న కాలంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని చెప్పారు. ఈ మహాసభకు ముందుగా పార్టీ పతాకాన్ని ఎంరుద్రమ్మ ఆవిష్కరించారు. మహాసభకు అధ్యక్షులుగా కుంకు తిరుపతయ్య అధ్యక్షత వహించగా సిపిఎం పట్టణ కార్యదర్శి కొదమ గుండ్ల నగేష్ ఒకటవ శాఖ కార్య దర్శి ఎస్కె ఆఫీస్ రెండవ శాఖ కార్యదర్శి ఎడ్ల సైదులు ఆనెగంటి మీనయ్య, ఎం రుద్రమ్మ ,నీలా రామ్మూర్తి ,వాస సంపత్ ;షర్టు శ్రీను ,గుర్రం యేసు ,పొ నుగోటి శ్రీనివాసరావు ,బు ల్లి పెళ్లి శ్రీను ,శ్రీను ,వ డ్లకొండ వెంకటేశ్వ ర్లు పా ల్గొన్నారు.

2002-2003 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నకిరేకల్, అక్టోబర్ 06(మనం న్యూస్) : నకిరేకల్ పట్ట ణంలోని శివరంజని విద్యా మందిర్ హైస్కూల్లో పదో తరగతి చదివిన 2002-03బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆది వారం ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు.21 ఏళ్ల తరువా త కలుసుకొని ఆనాటి మధుర స్మృతులను గుర్తు చేసుకు న్నారు. ఉద్యోగాలు, వ్యాపారాలు, వ్యవసాయంలో స్థిరపడిన ఆనాటి పదో తరగతి విద్యార్థులు ఒకరినొకరు పరిచయం చే సుకొని పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. వారు చేస్తున్న వృత్తి, ఉద్యోగాలు తెలుసుకొని, వారికి పాఠాలు నేర్పిన గురు వులను సత్కరించి, వారిపట్ల గౌరవాన్ని చాటుకున్నారు. శివర ంజని విద్యా మందిర్ కరస్పాండెంట్ భూపతి సత్తయ్య, ఉపా ధ్యాయులు, పూర్వ విద్యార్థులు చెగోని శీను, చేగోని నరేం దర్, పోతుల వెంకన్న, తండు వెంకన్న, కొండ కవిత, సునీత, నవ్య, స్వర్ణలత ఏడాకుల సంతోష్, చేగోని శ్రవణ్, మల్లేష్ ,మ హేష్, రాజు సైదులు, తదితరులున్నారు.

ప్రాణం ఖరీదు రూ.3 లక్షలు

- గగన్ వైద్యం

చండూరు,అక్టోబర్ 06(మనం న్యూస్) : నల్గొండ జిల్లా చండూరు లోని గగన్ ఆస్పత్రి అది.అంగడిపేట కు చెం దిన బొల్లం శ్రీను (52)తీవ్ర జ్వరంతో ఆస్పత్రిలో చేరాడు. అన్ని పరీక్షలు చేసిన వైద్యులు రోగికి ప్లేట్ లెట్స్ తగ్గాయని చెప్పారు.దాంతో ట్రీట్మెంట్ అందిస్తున్న సమయంలో రోగి పరిస్థితి విషమించింది.దాంతో మెరుగైన చికిత్స కోసం నల్లగొ ండలోని మరో ఆస్పత్రికి షిఫ్ట్ చేస్తుండగా రోగి మార్గమధ్యలో చనిపోయాడు.గగన్ ఆస్పత్రి వైద్యుల నిర్లక్ష్యమే కారణమ ంటూ మృతుడి బందువులు ఆరోపిస్తున్నారు.ప్రాణానికి నష్టప రిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో తీవ్ర పరిణామాలు ఉంటాయని మృతుడి తరపు పెద్దమనుషులు హెచ్చరించడం తో ఆస్పత్రి నిర్వాహకులు కాళ్ళ బేరానికొచ్చా రు.విషయం బయటకు పొక్కకుండా భాదితులతో రాజీ కుదు ర్చుకున్నారు.రూ 3 లక్షలకు డీల్ చేసుకున్నారు.ఇరు పక్షాలు రాజీకి రావడం తో శ్రీను ది సహజ మరణం అంటూ లెటర్ రాసిచ్చి,మృతదేహాన్ని ఇంటికి తీసుకెళ్ళారు బంధువులు. మొ త్తానికి ప్రాణం ఖరీదు 3 లక్షలకు కుదిర్చినట్టు గగన్ ఆస్పత్రి నిర్వాహకులపై విమర్శలు వస్తున్నాయి.నిర్లక్ష్యంగా వైద్యం చేస్తూ,రోగుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఆస్పత్రి నిర్వ హకులపై చర్యలు తీసుకోవాలనే డిమాండ్ సైతం వ్యక్తమ వుతుంది.

స్నేహితురాలి కుటుంబానికి అండగా పదవ తరగతి స్నేహితులు

- 67 వేల రూపాయల ఆర్థిక సహాయం

యాదగిరిగుట్ట,అక్టోబర్ 6 (మనం న్యూస్) : 33 సంవ త్సరాల క్రితం యాదగిరిగుట్ట ప్రభుత్వ పాఠశాలలో చదువు కున్న స్నేహితులు నేటికీ కలిసి ఉండి ఆ బ్యాచ్ లోని స్నేహి తులకు ఎటువంటి కష్టం వచ్చినా మేమున్నాం అంటూ నేటికీ కష్టసుఖాలను పంచుకుంటూ ఏ కుటుంబానికి ఆపద వచ్చిన ఆర్థిక సహాయం చేస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. 1990-1991 వ సంవత్సరంలో యాదగిరిగుట్టలో చదువు కొని ఉన్నత విద్యల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లి కొంత మంది స్థిరపడగా మరి కొంత మంది ఆయా రంగాలలో ఆరి కంగా ఎదిగారు. వీరంతా ఒక గ్రూపుగా ఏర్పడి ఆర్థికంగా కష్టాల్లో ఉన్న వారిని ఎంతో కొంత సహాయం చేస్తూ నేటికీ అందరూ కలిసి ఒకే కుటుంబం గా ఉండడం గమనార్హం. తమతో పాటు చదువుకున్న స్నేహితురాలు అరుణ భర్త దశ రథ అనారోగ్యంతో ఇటీవల మరణించడంతో ఆ కుటుంబా న్ని పరామర్శించి 67 నగదును స్నేహితురాలు అరుణకు అం దజేశారు. ఏ కష్టం వచ్చినా మేమందరం మీ వెంట ఉంటా మని హామీ ఇచ్చారు. .ఈ సందర్భముగా పదవతరగతి స్నేహి తులు ఆ కుటుంబాన్ని కలసి సంతాపాన్ని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో తాళ్ల లక్ష్మిరెడ్డి, గడ్డమీది మాధవులు, దీకొ ండ వెంకటేష్, కీసరి కిషన్, గుండ్లపల్లి నరసింహ, కర్రె మలే ష్, శిఖ బాలరాజు, సత్యనారాయణ (టీచర్)ఎక్కలదేవి భాస్క ర్, బిలిదే ప్రవీణ్, మూడ నరసింహ, బబ్బూరి పోశెట్టి, తదిత రులు పాల్గొన్నారు.

అక్రమంగా ఇసుక లారీ పట్టివేత

- ఒకరిపై కేసు నమోదు

చింతలపాలెం,అక్టోబర్ 06(మనం న్యూస్) : ఆదివా రం తెల్లవారుజామున నాలుగు గంటల సమయంలో టీజీ 29 టి 2489 అను లారీ కోదాడ నుండి చింతలపాలెం కు అక్రమ ంగా ఇసుకను తరలిస్తుండగా అట్టి లారీని పట్టుకొని తనిఖీ చేయగా ఇసుకకు సంబంధించి ఎటువంటి వే బిల్లు లేకపో వడంతో అట్టి లారీని పట్టుకొని కేసు నమోదు చేయడం జరిగి ంది. లారీ డ్రైవర్ పేరు బడావత్ ఉపేందర్ గ్రామం కూచిపూడి తండా అని తెలిసినది.అక్రమంగా ఇసుకనను తరలించినట్ల యితే అట్టివారి పైన కఠిన చర్యలు తీసుకొనబడును అని చిం తలపాలెం ఎస్సై అంతి రెడ్డి అన్నారు.

మనం

Follow : @Manamnews

ఖమ్మం

గతమెంతో ఘనం.. బ్రతుకే భారం...

- ఆదరణ కోల్పోతున్న చేతి వృత్తులు
- దుర్భరంగా మారిన మేదర్ల జీవితాలు
- ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకోలు

చర్ల, అక్టోబర్ 6 (మనం న్యూస్) : ఆధునిక యంత్రాల రాకతో పాటు ఆధునిక జీవన విధానంతో చేతి ఉత్పత్తుల వాడకం గణనీయంగా తగ్గిపోయింది. దీంతో చేతి వృత్తిదారుల జీవితాలు దుర్భరంగా మారాయి. ఒకప్పుడు బ్రతుకుపై భరోసాతో జీవనం సాగించిన కుటుంబాల పరిస్థితి నేడు భారంగా మారింది. గుమ్ములు, కోడి ఊతలు, చాటలు వంటి వ్యవసాయ, గృహోపకరణాలను తయారు చేసి పొట్టనింపుకునే మేదర్ల దుస్థితి పై 'మనం' అందిస్తున్న ప్రత్యేక కథనం.చర్ల మండలం లోని పలు చేతి వృత్తిదారుల కుటుంబాలు వ్యవసాయ ఆదారిత పరికరాలైన ఎదురు బొంగులతో తయారు చేసే చాటలు, ధాన్యం నిల్వ చేసుకునేందుకు గుమ్ములు, సరిహద్దు తడికలు, బుట్టలు తయారు చేసుకొని జీవనం సాగిస్తున్నారు. రెండు దశాబ్దాల క్రితం వరకు ఈ పరికరాలు వ్యవసాయంలో కీలక పాత్ర వహించేవి. ఇక్కడి రైతులు ప్రదానంగా వరి పంట సాగు చేస్తుండటంతో ధాన్యం నిలువ చేసుకునేందుకు గుమ్ములు, తూరుబాలు పట్టేందుకు చాటలను వినియోగించే వారు. ఒక్కో రైతు తన స్థోమతను బట్టి ఏటా 20 నుండి 30 వరకు చాటలు, రెండు, మూడు గుమ్ములను కొనుగోలు చేసేవాడు. దీంతో సీజన్ వచ్చేసరికి మేదర్లకు చేతి నిండా పనితో పాటు ఆదాయం ఉండేది. ఆ రోజులలో ప్రతి ఇంటిలో నాటుకోళ్లను పెంపకం సాగించేవారు. వాటి రక్షణకు వెదురు బొంగులతో చేసిన ఊతలను వాడేవారు. దీంతో ఏడాదంతా మేదర్లకు పని దొరికేది. వీటి అమ్మకాల ద్వారా ఉపాది పొందేవారు. కాలం ఆధునిక యంత్రాలవైపు పరుగులు తీయడంతో మేదర్లు క్రమంగా తమ ఉపాధిని కోల్పోయారు.

ధాన్యం తూరుబాలు పట్టేందుకు గతంలో చాటలను వినియోగించేవారు. ప్రస్తుతం ట్రాక్టర్లకు పంకాను అమర్చి తూరుబాలు పడుతుండటంతో చాటల కొనుగోలు గణనీయంగా తగ్గిపోయింది. యంత్రాల వినియోగం కు ముందు ఒక్కో రైతు 20 నుండి 30 వరకు చాటలను కొనుగోలు చేయగా ప్రస్తుతం 5 లోపే కొనుగోలు చేయడంతో మేదర్ల ఉపాధికి అడ్డంకిగా మారింది. కాలంతో పాటు రైతులు కూడా ఆదునికత వైపు అడుగులు వేయడం, ప్రభుత్వాలు గిట్టుబాటు దరలు కల్పించి కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోళ్ళు చేపడుతుండటంతో రైతులు ధాన్యం నిల్వ చేయకుండా ఎప్పటిదప్పుడు అమ్ముకుంటూ సొమ్ము చేసుకొంటున్నారు. కొంత మంది రైతులు ధాన్యం నిల్వలకు గుమ్ములను వాడకుండా గోదాములను వినియోగిస్తున్నారు. మరోవైపు మాంసాహార ప్రియులు బాయిలర్ కోళ్ల మాంసంపైకి మరలడంతో గ్రామాలలో నాటుకోళ్ల పెంపకం గణనీయంగా తగ్గింది. దీంతో కోడి ఊతల కొనుగోళ్ళు తగ్గిపోయాయి. మరోవైపు ఇంటి సరిహద్దులకు ప్రహరీ గోడలు నిర్మిస్తుండటంతో తడికల వినియోగం తగ్గిపోయింది. ఈ నేపథ్యంలో మేదర ఉత్పత్తులపై ఆధారపడి జీవనం సాగిస్తున్న కుటుంబాల జీవనం దుర్భరంగా మారింది. దీనికి తోడు గుమ్ములు, చేటలు, కోళ్ల ఊతలు, బుట్టలు, తడికల తయారీకి ఉపయోగించే వెదురు బొంగులు స్థానిక అడవులలో లభించకపోవడంతో 100 కిలోమీటర్ల దూరంలో ఉన్న చింతూరు మండలం నుండి కొనుగోలు చేసి చర్లకు తీసుకొస్తుండటంతో మేదర్లకు ఖర్చు పెరిగుతోంది. ఇక్కడికి చేరుకునే సరికి ఒక్కో బొంగు ఖరీదు రూ. 200 లవుతోంది. ఒక కోడి గంప తయారు చేయాలంటే ఒక బొంగు పడుతోంది. దానిని మార్కెట్ లో రూ. 250 కు అమ్మకాలు సాగిస్తున్నారు. తయారీ కూలీ కలుపుకుంటే గిట్టుబాటు కావడం లేదు. దీంతో చేసేది లేక నాలుగు రకాల వస్తువులను తయారు చేసుకొని వారాంతపు సంతలతో పాటు ద్విచక్ర వాహనాల పైవతిరుగుతూ మేదరి ఉత్పత్తులను అమ్మకాలు సాగిస్తున్నారు. మేదర ఉత్పత్తి తప్ప వేరే పనిరాని వీరికి రోజంతా కష్టపడితే అన్ని ఖర్చులు పోను రూ. 300 మిగులుతోంది. ఒకరిపై ఆదరపడకుండా స్వయం ఉపాది పొందుతున్నామనే తృప్తి వీరికి మిగులుతోంది. ఆదరణ కోల్పోతుండటం, గిట్టుబాటు దరలేక కనీసం కూలీ కూడా గిట్టుపాటు కాక పోవడంతో చివరి దశలో ఉన్న చేతివృత్తులను ప్రభుత్వం ప్రోత్సహించకుంటే భవిష్యత్తులో ఇవి కనుమరుగయ్యే ప్రమాదం ఉన్నది. ప్రభుత్వాలు చేతి వృత్తిదారులకు ఆర్థిక సహాయం అందించి ఉపాది కల్పించాల్సిన అవసరం ఎంతయినా ఉన్నది.

చేతివృత్తులే జీవనాధారం

ఏకుల మహేష్, చేతి ఉత్పత్తిదారుడు, చర్ల తరతరాల నుండి మా కుటుంబం చేతి వృత్తులపై ఆదారపడి జీవనం సాగిస్తోంది. యంత్రాల వినియోగం కారణంగా చేతి ఉత్పత్తులయిన గుమ్ములు, చేటలు, కోళ్ల ఊతల కొనుగోళ్ళు గణనీయంగా తగ్గిపోయాయి. పెరిగిన దరల కారణంగా రోజంతా కష్టించి పనిచేస్తే కూలి మందం రూ. 300 ఆదాయం లభిస్తోంది. ఒకరి క్రింద పని చేయకుండా స్వయం ఉపాధి పొందుతున్నామనే తృప్తి ఈ పని ద్వారా పొందుతున్నాం.

వృత్తిదారులను ప్రోత్సమించాలి

ఏకుల మల్లమ్మ, చేతి వృత్తుల తయారీదారురాలుచ చర్ల గతంలో వ్యవసాయ సీజన్ వచ్చిందంటే చేతి నిండా పనితో పాటు ఆదాయం ఉండేది. ప్రస్తుతం అటువంటి పరిస్థితి లేదు. కుటుంబ పోషన భారంగా ఉంది. ప్రభుత్వం చేతి వృత్తిదారులను ప్రోత్సహించాలి. మా కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించి కుల వృత్తులను కొనసాగించేలా చర్యలు చేపట్టాలి.

శ్రీ చక్ర పుర నివాసినీ శ్రీ లలితా త్రిపుర సుందరిగా దుర్గమ్మ

అడవిదేవులపల్లి, అక్టోబర్ 6 (మనం న్యూస్) : అడవిదేవుల పల్లి మండల కేంద్రం మహిషాసూరమార్థిని ఆలయం లోదేవీ శర న్నవ రాత్రులు (దసరా మహోత్సవములు) అంగరంగవైభవం గాజ రుగుతున్నాయి.దసరా మహోత్సవాల్లో భాగంగా ఆదివారం శ్రీ చక్రానికి అధిష్టాన శక్తి పంచ దశాక్షరీ మహా మంత్రాది దేవతా త్రిపురాత్రయంలో రెండో శక్తి అయిన శ్రీ లలితా త్రిపురసుందరీ దేవిగా అడవిదేవులపల్లి మహిసశురామార్థిని అమ్మ వారు భక్త జనా నికి దర్శనమిచ్చింది.లలిత త్రిపురసుందరీదేవిగా చిరునవ్వులు చిం దిస్తూ ఒక చేతిలో చెరుకు గడ ధరించి అపురూప లావణ్యంతో ప్రకాశిస్తూ భక్తులకు కన్నుల పండువ చేసింది.ఆలయ పూజారి వెల్ల టూరి రామ్మోహన్ అమ్మ వారికీ ప్రత్యేక పూజలు చేసి విచ్చేసిన భక్తులకు తీర్ద ప్రసాదాలు అందజేశారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

- చిన్ననాటి స్నేహితులకు అందరం అండగా ఉంటాం

గరిడేపల్లి,అక్టోబర్ 06(మనం న్యూస్) : మండల కేంద్రంలో ఆదివారం జరిగిన 1988 – 89 బ్యాచ్ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు.చిన్ననాటి స్నేహితులు ఒకేచోట కలవడంతో ఒకరికి ఒకరు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధితోపాటు చిన్న నాడు కలిసి చదువుకున్న విద్యార్థులకు ఎటువంటి ఆపద వచ్చిన అందరూ అండగా ఉంటామని అన్నారు.అనంతరం స్కూల్లో చిన్ననాడు ఆడిన ఆటలు పాడిన పాటలు గుర్తుచేసుకొని ఆడి,పాడి ఆనందం వ్యక్తం చేశారు.అనంతరం నాడు విద్యా బుద్ధులు నేర్పిన గురువులను,శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఆనాటి ఉపాధ్యాయులు పి. రామ్మూర్తి,పి. చంద్రారెడ్డి,ఎన్. వెంకట్రెడ్డి,ఎస్. శ్రీనివాసు,ఆర్. వెంకటలక్ష్మి అమృతారెడ్డి,పూర్వ విద్యార్థులు ఆర్.జగ్గారెడ్డి ఎస్.విజయ మారుతి, సిహెచ్.వీరయ్య,ఎండిజయరుద్దీన్,పి.ముత్యాలు,సిహెచ్. మట్టయ్య,జి.శ్రీనివాస్,ఏ బాల్ రెడ్డి,పి.రమాదేవి,చంద్రకళ,ఎం. మణెమ్మ,టీ.కవిత,పి.పద్మ,ఎస్. సావిత్రి,కే.శ్రీనివాస్,ఎం. మట్టారెడ్డి,పి.సైదులు,కే. సైదిరెడ్డి,ఎండి.యాస్గర్,ఆర్వి.రామన్,వెంకటేశ్వర్లు,తదితరులు పాల్గొన్నారు.

మమత స్కూల్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం

- గత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్న పూర్వ విద్యార్థులు

నల్లగొండ,అక్టోబర్ 06(మనం న్యూస్) : మమతా స్కూల్ 2007–08 పూర్వ విద్యార్థుల సమ్మేళనం పట్టణంలోని ఐఎంఏ భవనంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ బ్యాచ్ పూర్వ విద్యార్థులందరూ హాజరై గత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. మమతా స్కూల్ కరస్పాండెంట్ యానాల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ పూర్వ విద్యార్థులందరూ కలిసి ఇలాంటి సమ్మేళనాలు నిర్వహించడం వల్ల జ్ఞాపకాలను గుర్తు చేసుకోవడం కాకుండా కష్టసుఖాలను చెప్పుకునే అవకాశం ఉంటుందన్నారు. పూర్వ విద్యార్థులందరూ తమ జీవితంలో స్థిరపడి మంచి జీవితం గడపాలని తమ కోరిక అని అన్నారు. అనంతరం విద్యార్థులు గురువులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆనందు, స్వామి గణేష్, లక్ష్మణ్ ,ప్రభావతి ,ఆస్కారి సుల్తానా, వీణ పూర్వ విద్యార్థులు సముద్రాల శ్రీనివాస్, బత్తిని తరుణ్ తేజ, ప్రవీణ్ ,నరేందర్ ,నవీన్ ,ప్రశాంతి ,నికిత దీప్తి, భవ్య శ్రీ పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై పోరాడుతూనే ఉంటాం

అనంతగిరి,అక్టోబర్ 06(మనం న్యూస్) : ప్రజా సమస్యలపై సిపిఐ పార్టీ తరపున నిరంతరం పోరాటాలను కొనసాగిస్తామని ,హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేస్తామని సిపిఐ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు.మండలంలోని శాంతినగర్ గ్రామంలో నిర్మాణ ప్రజా సంఘాల సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడుతూ. నిరంతరం ఉద్యమిస్తూ ప్రజల పక్షాన పోరాటాలు నిర్వహిస్తూ వారి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. ప్రతి మనిషికి పుట్టుక చావు అనేది సహజం కానీ కమ్యూనిస్టులు మాత్రం మరణించిన ప్రజల హృదయాల్లో బతికే ఉంటారని వారన్నారు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక చట్టాలు తీసుకువచ్చి కార్మికుల నెత్తిన మోయలేని భారాన్ని మోపి అన్యాయానికి గురిచేస్తుందని కార్మిక హక్కుల కోసం పేద బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం ఉద్యమించే ఏకైక పార్టీ కమ్యూనిస్టు పార్టీ మాత్రమేనని ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రతి కామ్రేడ్ కృషి చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విదానాలను అవలంబిస్తుందని వ్యవసాయ కూలీలకు ప్రకటించిన 12 వేల భృతిని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలన్నారు. అనంతరం గ్రామ కమిటీని ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల ప్రధాన కార్యదర్శి బద్దం కృష్ణారెడ్డి, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కల్లు గీత కార్మికులకు కాటమయ్య రక్షక కవచం కిట్లు పంపిణీ

- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

మణుగూరు, అక్టోబర్ 6(మనం న్యూస్): మణుగూరు జడ్పీ హైస్కూల్ నందు కల్లు గీత కార్మికులకు కాటమయ్య రక్షక కవచం కిట్లను పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పంపిణీ చేశారు. తదుపరి ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేకమంది గౌడ్ కార్మికుల రక్షణ కోసం సేఫ్టీ కిట్టు అందజేయడం ఒక మంచి కార్యక్రమమని అన్నారు. అనేకమంది కల్లు గీత కార్మికులు చెట్లు ఎక్కే సమయంలో అదుపుతప్పి ప్రమాదవశాత్తు మరణిస్తున్నారని ఈ మరణాలను దృష్టిలో పెటుకుని కల్లు గీత కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం సేఫ్టీ కిట్లు అందచేస్తోందన్నారు. ఒక కిట్టు విలువ 12000 వేరు అని శిక్షణ పొందిన 75 మంది కల్లు గీత కార్మికులకు అందజేశారు ఎవరికైనా కిట్లు రాని వారు ఉంటే మళ్ళీ దరఖాస్తు చేసుకోవాలని ప్రతి ఒక్కరికి అందజేసే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందని పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు తెలియజేశారు.ఈ కార్యక్రమానికి జిల్లా డి బి సి అధికారి ఇందిరా, ఎంపీడీవో శ్రీనివాస రావు, మణుగూరు ఎక్సైజ్ సీఐ రాజిరెడ్డి , గౌడ్ సంఘం జిల్లా, మండల నాయకులు, మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్య క్షులు పిరినకి నవీన్ , కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, మహిళ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎఫ్‌సిఐ గోడౌన్స్ కార్మికుల అక్రమ బదిలీలను ఆపాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

ఖమ్మం, అక్టోబర్ 6(మనం న్యూస్)ః ఎఫ్.సి.ఐ. కార్మికుల అక్రమ బదిలీలు ఆపాలని, అదే విధంగా ఒక్కసారే అందర్నీ బదిలీ చేయకూడదని వెబ్సైట్ కార్మికులు చేస్తున్న నిరసన సభలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరావు అన్నారు. తిరుపతి రెడ్డి అధ్యక్షత వహించిన సభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ, గత 40 సంవత్సరాలుగా అనేక ఇబ్బందులను ఎదుర్కొని, ఎఫ్.సి.ఐ. సంస్థని నమ్ముకుని జీవిస్తున్న కార్మికులను బదిలీ చేయడం అనేది అత్యంత దుర్మార్గమని, బదిలీలను వెంటనే నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే కార్మికుల న్యాయ సమ్మతమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని, కార్పొరేట్ కంపెనీలకు ఎఫ్.సి.ఐ. ఆస్తులను కారు చౌకగా కట్టబెట్టాలనే కేంద్ర ప్రభుత్వ కుటిల ప్రయత్నాలను తిప్పి కొట్టాలని కార్మిక వర్గాన్ని కోరారు.ఈ సభలో సిఐటియు జిల్లా నాయకులు యర్రా శ్రీకాంత్, కళ్యాణ వెంకటేశ్వరరావు, వై.విక్రం, టి.విష్ణువర్ధన్, నాయకులు యర్రా మల్లికార్జున్, వేల్పుల నాగేశ్వరరావు, సుమన్వెల్ వెంకటేశ్వర్లు, రబ్బాని, లింగయ్య, కాశీం తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రపతి నిలయాన్ని సందర్శించిన విద్యార్థులు

ఖమ్మం, అక్టోబర్ 6(మనం న్యూస్)ః నగరంలోని ఎస్ ఆర్ బి జి ఎన్.ఆర్ కళాశాల యువ టూరిజం క్లబ్ విద్యార్థులు యాభై మందిఆదివారం నాడు భారతీయ కళా మహోత్సవం పేరిట జరుగుతున్న ఈశాన్య రాష్ట్రాల కళలు, జీవన విధానం ఆహారపు అలవాట్లు, ప్రాంతీయ వైవిధ్యమైన నృత్యరీతులను తిలకించారని కళాశాల ప్రిన్సిపాల్ డా.మొహ్మద్ జాకిరుల్లా తెలిపారు.రాష్ట్రపతిభవన్, ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి మంత్రిత్వ శాఖ, భారత సాంస్కృతిక శాఖ సంయుక్తంగా గతనెల 29 నా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రారంభించిన కళా మహోత్సవం ఆదివారం తో ముగిసినదని తెలిపారు. కళాశాల కళాశాల విద్యా కమిషనర్ ఉత్తర్వుల మేరకు ప్రత్యేక పర్యటన ను బొల్లారం లో గల రాష్ట్రపతి నిలయాన్ని సందర్శించారు.కార్యక్రమంలో యువ టూరిజం క్లబ్ కోఆర్డినేటర్ డాఎం.వి.రమణ , అధ్యాపకులు డా.డి.శ్రీనివాస్,డా.వై.రవివర్ధన్ పాల్గొన్నారు.

రామాచారి కుటుంబ సభ్యులకు పరామర్శ

మరిపెడ, అక్టోబర్ 6(మనంన్యూస్): మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ నాలుగో వార్డ్ కు చెందిన పానుగంటి రామాచారి భార్య కళమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆదివారం ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే జాటోత్ రామచంద్రనాయక్ వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కళమ్మా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మరిపెడ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తాజుద్దీన్,మాజీ కౌన్సిలర్ గుండగాని ఎంకన్న,గుంటి రవి,తాదూరి బ్రహ్మచారి, రామగిరి సత్యనారాయణ,మాజీ వార్డ్ మెంబర్ జ్యోతి,సత్యనారాయణ,సయ్యద్ సర్వర్,ఎస్.కె యాకుబ్ పాషా,తదితరులు పాల్గొన్నారు.

నరేష్ రెడ్డి మృతికి మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ నివాళి

మరిపెడ, అక్టోబర్ 6(మనంన్యూస్): ప్రముఖ రాజకీయవేత్త 40 సంవత్సరాల రాజకీయ చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ నాయకులు నూకల నరేష్ రెడ్డి ఇటీవల హృదయ సంబంధిత సమస్యతో మృతి చెందగా ఆదివారం మాజీ మంత్రి ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్, మాజీ ఎంపీ సీనియర్ లీడర్ ఆర్ సురేందర్ రెడ్డి తో కలిసి పురుషోత్తమయి గూడెం గ్రామంలో నరేష్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

తొండ గ్రామం అండర్ పాస్ కోసం కృషి

తిరుమలగిరి,అక్టోబర్ 6(మనం న్యూస్) : మండలలోని తొండ గ్రామ ంలో వలిగొండ–తొర్రూర్ హైవే పై అండర్ పాస్ ఏర్పాటు హైదరాబాద్ సెంట్రల్ బిజెపి అధ్యక్షుడు నెమరుగొ మ్ముల గౌతమ్ రావు కృషి చేస్తున్నా రని తొండ గ్రామ ప్రజలు తెలిపారు. ఆదివారం తొండ గ్రామంలో అండర్ పాస్ ఏర్పాటు చేసే ప్రాంతాన్ని గౌతం రావు తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ అండర్ పాస్ ఏర్పాటు కు కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని ఈనెల 9 తేదీన కలవడానికి గౌతమ్ రావు అవకాశం కల్పించి కృషి చేస్తున్నందు కు తొండ గ్రామ ప్రజల తరపున కృత జ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌతమ్ రావు, గోపాల్ రెడ్డి, రామారావు, కోటయ్య, సాయి, చంద్రయ్య, వెంకన్న ఉన్నారు.

పురుషోత్తం రెడ్డి చిత్రపటానికి నివాళి

అనంతగిరి, అక్టోబర్ 6(మనం న్యూస్) : రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి తండ్రి పురుషోత్తం రెడ్డి అనారోగ్యంతో ఆదివారం తెల్లవారుజామున మృతిచెందగా..ఆదివారం మండలంలోని గోండ్రియాల గ్రామ కాంగ్రెస్ నాయకులు పురుషోత్తం రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంత రం మంత్రి ఉత్తమ్ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కాంగ్రెస్ అధ్యక్షుడు గొట్టేముక్కల బాబురావు, శివాలయ కమిటీ చైర్మన్ ఏటుకూరి రమేష్, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక చేయుత

టేకుమట్ల,అక్టోబర్ 06(మనం న్యూస్) : మండలంలోని వెంకట్రావ్ పల్లి గ్రామానికి చెందిన గీత కార్మికుడు పొన్నం మల్లయ్య రోడ్డు ప్రమాదంలో ఇటీవల మృతిచెందగా, ఆదివారం జరిగిన దశదినకర్మ కార్యక్రమం సందర్భంగా మండల గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పదివేల రూపాయల ఆర్థిక సాయం మృతుడి కుటుంబానికి అందజేసి మేమున్నామని భరోసా కల్పించారు. గౌడ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షుడు నేరెళ్ల రామ కృష్ణ గౌడ్ మండలంలోని గౌడ సభ్యులను అంత ఏకం చేస్తూ, గౌడ కులం లో ఎవరు మృతి చెందిన గౌడల సంఘం నుండి మృతుల కుటుంబాలకు అందిస్తూ గౌడుల ఐక్యతకు తోడ్పడుతున్నారు.ఇప్పటికే ఇంటి పెద్దన్న



కోల్పోయిన మూడు కుటుంబాలకు ఆర్థికంగా చేయూతని అందించి ఆ కుటుంబాలకు బాసటగా నిలిచారు. ఇలా వాట్సాప్ గ్రూపు వేదికగా మండలంలో ని గౌడ కులస్తులందరు ఏకమై ఆపదలో సాయం చేస్తూ ముందుకు సాగుతున్నారు. చిట్యాల సిఐ గన్ మెన్ పుల అశోక్ గౌడ్ మృతుడి కుటుంబానికి 15 వేల రూపాయల ఆర్థిక సాయం అందించి మానవత్వం చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు గుర్రం శీను.రామకృష్ణ గౌడ్, పులి అశోక్ గౌడ్, పెసర రాజేష్ గౌడ్, కోటగిరి సతీష్ గౌడ్, నేరెళ్ల సునీల్ గౌడ్, గవాస్కర్ గౌడ్, పొన్నం చంద్రయ్య, కుమార్ గౌడ్, హరికృష్ణ గౌడ్, సంతోష్.రాజు, నేరెళ్ల శ్రీనివాసు ఐలయ్య, బండి శీను, నరేష్, సురేష్, కిరన్ మొగిలి, సదయ్య, దేవేందరు.తదితరులు పాల్గొన్నారు.

రామ మందిరం ఈవోగా నాగేండ్ల శంబిరెడ్డి

మేళ్లచెరువు, అక్టోబర్ 06 (మనం న్యూస్) : మండల కేంద్రంలోని శ్రీరామ మందిరానికి కార్య నిర్వహణ అధికారిగా నాగెండ్ల శంబి రెడ్డి పదోన్న తిపై ఇక్కడికి వచ్చారు. గతంలో ఆయన అనంతగిరిలోని శ్రీ రఘునాథ రా మలింగేశ్వర స్వామి వారి దేవాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తిస్తూ ప్రమోషన్‌పై ఈవోగా వచ్చారు. ఈ మేరకు రాష్ట్ర దేవాదా య శాఖ మంత్రి కొండా సురేఖ చేతు ల మీదుగా పదోన్నతి పత్రాన్ని అందుకున్నారు. సోమవారం పదవి బాధ్యత లు చేపట్టనున్నట్ల శంబిరెడ్డి తెలిపా రు.

దుర్గా దేవికి ప్రత్యేక పూజలు చేసిన గాదరి

తిరుమలగిరి, అక్టోబర్ 6 (మనం న్యూస్) : తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలోని పాత గ్రామంలో శ్రీ దుర్గాదేవి కమిటీ ఏర్పా టుచేసిన శ్రీ దుర్గా దేవి కి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఎస్.ర ఘునందన్ రెడ్డి, మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్ కుమార్, నరోత్తం రెడ్డి, కందుకూరి బాబు, రామ్మూర్తి గౌడ్, దయ యాదవ్, అంబయ్య తదితరులు పాల్గొన్నారు.

మా ఎమ్మెల్యే కనబడుట లేదు

- గజ్వేల్ పోలీసులకు కాంగ్రెస్ నేతల ఫిర్యాదు

గజ్వేల్, అక్టోబరు 6 : మాజీ ముఖ్యమంత్రి, గ జ్వేల్ ఎమ్మెల్యే కేసీఆర్ పది నెలలుగా కనిపించడం లేదని, వెతికి పెట్టాలని సిద్ది పేట జిల్లా గజ్వేల్ పోలీసులకు స్థానిక కాంగ్రెస్ నేతలు ఆదివారం ఫిర్యాదు చేశారు. కేసీఆర్ ఆచూకీని కనిపెట్టి నియోజకవర్గ ప్రజల ముం దుకు తీసుకురావాలని కోరారు. టీపీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్‌రావు, పార్టీ కార్యకర్తలతో కలిసి గజ్వేల్ ఇన్స్పెక్టర్ సైదాకు ఫిర్యాదు పత్రాన్ని అం దజేశారు. ఈ సందర్భంగా బండారు శ్రీకాంత్‌రావు మాట్లాడుతూ.. కేసీఆర్ మీరెక్కడా? అని ప్రశ్నించారు. వారం రోజుల్లో కేసీఆర్ జాడ తెలియకపోతే తామే వెతుకుతామని తెలిపారు. ఎన్ని కల్లో గెలిచి పది నెలలు కావస్తున్నా ని యోజకవర్గంలో ఆయన జాడలేదని పేర్కొన్నారు. ప్రజల కాలిలో ముల్లు దిగితే పంటితో తీస్తానని చెప్పి మరిచి పోయారా? అని గుర్తుచేశారు. కేసీఆర్ యోగక్షేమాలు తెలుసుకోవాల్సిన బాధ్యత ఆయన్ను ఎమ్మెల్యేగా గెలిపించిన గజ్వేల్ ప్రజల మీద ఉందన్నారు. పోలీసులు కేసీఆర్ ఆచూకీ చెప్పకపో తే.. తామే కేసీఆర్ ఫామ్హౌకి స్వయంగా వెళ్లి యోగక్షేమాలు తెలుసుకుంటా మని అన్నారు.

బాల త్రిపుర సుందరీ అవతారంలో గర్భ గౌరీ దేవీ

మహాదేవపూర్,అక్టోబర్ 06(మనం న్యూస్) : మండల కేంద్రంలో గర్భగౌరీదేవి శరన్నవరాత్రులు ఘనంగా జరుగుతున్నాయి. నాలుగోరోజు శ్రీబాల త్రిపురాసుందరీ దేవి అలంకరణ తో గర్భ గౌరీ దేవీ భక్తులకు దర్శనమిస్తుంది. ఆదివారం కాటారం డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి దంపతులు దేవీ మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ పురోహితులు మాడుగుల చంద్రశేఖర శర్మ డిఎస్పీ దంపతులను వేద మంత్రాలతో ఆశీర్వదించి, సన్మానించారు అనంతరం అమ్మ వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఆలయ విశిష్టత ను డిఎస్పీ దంపతులకు వివరించారు.సంతానం ఇచ్చే తల్లి గర్భగౌరీదేవి అని,గర్భ గౌరీని పూజిస్తే సంతానం కలుగుతుందని,ఈ దేవాలయం నిర్మాణం పూర్తి చేయాలని సంకల్పించి మూడు సంవత్సరాలుగా దుర్గాదేవి శరన్నవరాత్రులు నిర్వహిస్తూ వస్తున్నామని, అందరి సహాయ సహకారాలతో ఈ ఆలయ నిర్మాణం పూర్తి చేస్తామన్న విశ్వాసం కలుగుతుందని గర్భగౌరీ ఆలయ చైర్మన్ మాడుగుల చెంద్రశేఖర శర్మ తెలిపారు.ఈ కార్య

క్రమంలో ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు మోతం వెంకటేశ్వర్లు,మెరుగు నరసింహస్వామి,మెరుగు లక్ష్మణ్, కారెంగుల బాపురావు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో హిందుకు చిరు సన్మానం



- దళితరత్న అవార్డు గ్రహీత బురాన్ ప్రభాకర్

చేవెళ్ల, అక్టోబర్ 6 (మనం న్యూస్) : రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం లోని చేవెళ్ల మండల కేంద్రం లో గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికుడు కందాడ సాయన్న కూతురు హిందు కాళోజీ కళాశాలలో మాబ్స్ సిట్ ఉచితంగా సాధించడంతో చేవెళ్ల అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో సాయన్న ఇంటికి వెళ్లి హిందు,సాయన్నను శాలువతో సన్మానించి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఫోటో అందించి అభినందించారు.ఈ సందర్భంగా దళితరత్న అవార్డు గ్రహీత బురాన్ ప్రభాకర్ మాట్లాడుతూ.....చదువుకు పేదరికం అడ్డుకాదని హిందు నిరూపించిందని, ప్రభుత్వ పాఠశాలలో చదివి ఏం బి బి ఎ స్ సీట్ సాదించచడం గౌరవంగా ఉందని,పట్టుదలతో చదివితే విజయం దక్కుతుందదడానికి నిదర్శనమన్నారు.సాయన్న కుటుంబంలో సరస్వతి పుత్రులు జన్మించారని తెలిపారు. హిందు పెద్ద డాక్టర్ అయి పేదలకు వైద్యం అందించాలని సూచించారు.తండ్రి కష్టాన్ని చూసి పట్టుదలతో చదివి ఏం బి బి ఎస్. లో ఉచితంగా సీట్ సాధించిన హిందును ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థి హిందు స్టేషనరీ ఖర్చుల కోసం బురాన్ ప్రభాకర్ రూ. 10వేలు రూపాయలు అందించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బ్యాగరి రాములు.చేవెళ్ల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు సున్నపు ప్రవీణ్.సీనియర్ పాత్రికేయులు బ్యాగరి గోపాల్. రాకేష్.మధు. కోర్టు యాదయ్య. జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతు ప్రయోజనాలు కాదు, రాజకీయ ప్రయోజనాలే బిఆర్ఎస్‌కు ముఖ్యం

- కప్పాటి పాండురంగారెడ్డి

రంగారెడ్డి,అక్టోబర్ 06(మనం న్యూస్) : బిఆర్ఎస్ కు రాజకీయ ప్రయోజనాలే తప్ప రైతుల ప్రయోజనాలు కాదు అని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి, కాంగ్రెస్ నాయకులు అందుగుల సత్యనారాయణ,సయ్యద్ అజీజ్, ఎగ్గిడి క్రిష్ణ, సభావట్ గణేష్ నాయక్ ఏకుల మహేందర్ కురుమ,ఉండల బాబు రావు,ఎగిరి శెట్టి నర్సంహ అన్నారు. ఆదివారం కందుకూరు మండలంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో 22 లక్షల మందికి పైగా రైతులకు రుణమాఫీ చేశామని.. మరో 20 లక్షల మందికి ఆర్థిక వెసులుబాటు చూసుకుంటూ రుణమాఫీ చేస్తామని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలుపుతున్నా.. రుణమాపీపై ప్రభుత్వం ఎప్పటికప్పుడు స్పష్టమైన వివరాలు తెలియ చేస్తున్నప్పటికీ బిఆర్ఎస్ నాయకులు రైతులను గందరగోళ పరచి రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారు అని అన్నారు.రైతులు బ్యాంకుల ద్వారా పంట రుణాలు తీసుకున్నవారి సంఖ్య 42 లక్షలు కాగా 22,37,848 మాపీ కాగా మిగతా 20 లక్షల మందికి రుణమాపీ

చేస్తాం అని చెపుతున్నా రుణ మాపీ పథకం పూర్తి అయ్యిందని ప్రభుత్వం ప్రకటించింది అని బిఆర్ఎస్ నాయకులు అబద్దాలు చెప్పి ప్రజలను తప్పుతోవా పట్టిస్తున్నారు వారు మండి పడ్డారు.

కలిసి మెలిసి ఉందాం-కాలనీ అభివృద్ధికి కృషి చేద్దాం

- రాక్ టౌన్ కాలనీ సొసైటీ సర్వసభ్య సమావేశంలో వక్తలు

రంగారెడ్డి,అక్టోబర్ 06(మనం న్యూస్) : ఎల్బీనగర్ నియోజకవర్గంలో ఆదర్శ కాలనీగా అభివృద్ధి చెందుతున్న రాక్ టౌన్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ సొసైటీ సర్వసభ్య సమావేశం ఆదివారం సొసైటీ కార్యాలయం ప్రాంగణంలో జరిగింది. సొసైటీ అధ్యక్షుడు ఎర్ర వినోద్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో అధ్యక్షుడితో పాటు సొసైటీ ఉపాధ్యక్షుడు మణిపాల్ రెడ్డి,సంయుక్త కార్యదర్శి సూర్యనారాయణ, కోశాధికారి జి.నాగరాజు, సలహాదారులు మోహన్ రెడ్డి, సంజీవరెడ్డి తదితరులు మాట్లాడారు. వీరితో పాటు పలువురు సొసైటీ కార్యవర్గ సభ్యులు, సాధారణ సభ్యులు కూడా కాలనీ సమస్యలు, సొసైటీ పని తీరుపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కాలనీ పెద్దలు స్వాతంత్ర్య సమర యోధుడు, రిటైర్డ్ డిఎస్పీ చంద్రప్రకాష్, సొసైటీ సభ్యుడైన సీనియర్ జర్నలిస్టు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, మహానది పత్రిక ఎడిటర్ మామిడి సోమయ్యను ఘనంగా సన్మానించారు.ఈ సమావేశంలో మాజీ అధ్యక్షులు బి. మాధవ రెడ్డి, పి. రాంరెడ్డి,పి. సుదర్శన్ రెడ్డి, మాజీ ఉపాధ్యక్షులు కొండల్ రెడ్డి, నవీన్, రాంచంద్రా రెడ్డి, జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డిజిటల్ మోసాలకు పాల్పడుతున్న 18 మంది సైబర్ నేరగాళ్ల అరెస్టు

- దేశవ్యాప్తంగా 319 కేసులు, తెలంగాణలో 45
- రాష్ట్రంలో బాధితుల నుంచి రూ. 7 కోట్లు కాజేత
- రంగంలోకి సైబర్‌క్రైమ్ బృందాలు... 3 రాష్ట్రాలు గాలించి పట్టివేత
- రూ. 5 లక్షల నగదు, సెల్‌ఫోన్‌లు, హార్డ్‌డిస్క్‌లు స్వాధీనం

హైదరాబాద్, అక్టోబరు 6(మనం న్యూస్) : రోజుకో కొత్తరకం మోసంతో అమాయకులను బురిడీ కొట్టించి కోట్లు కొల్లగొడుతున్న అంతర్రాష్ట్ర సైబర్ నేరగాళ్ల ముఠాను సైబర్ క్రైమ్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దేశవ్యాప్తంగా 319 కేసుల్లో మోస్ట్ వాంటెడ్గా ఉన్న 18 మంది సైబర్ నేరగాళ్లను అరెస్టు చేశారు. తెలంగాణలో వీరిపై 45 కేసులున్నట్లు పోలీసులు గుర్తించారు. నిందితుల నుంచి రూ. 5 లక్షల నగదు, 26 సెల్ఫోన్లు, 16 ఏటీఎం కార్డులు, హార్డిస్కులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితుల కోసం ఆరు ప్రత్యేక పోలీసు బృందాలు రంగంలోకి దిగి... కర్ణాటక, మహారాష్ట్ర, రాజస్థాన్ రాష్ట్రాల్లో ముమ్మరంగా గాలించి పట్టుకున్నాయి. వారి ఖాతాల్లో ఉన్న రూ. 1.61 కోట్లు ఫ్రీజ్ చేశాయి. నేరగాళ్లు డిజిటల్ మోసాలు, సెక్స్టార్షన్(మార్ఫింగ్ చేసి బెదిరించి డబ్బు డిమాండ్ చేయడం వంటివి), ఓటీపీ ఫ్రాడ్, ఇన్సూరెన్స్ మోసాలు వంటి పలు సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని, తెలంగాణలో ఈ తరహాలోనే బాధితుల నుంచి రూ. 6.94 కోట్లు కాజేశారని హైదరాబాద్ కమిషనర్ సీవీ ఆనంద్ వెల్లడించారు. బాధితుల ఫిర్యాదు మేరకు సైబర్ నేరగాళ్లపై నిఘా ఉంచి మాటువేసి పట్టుకున్నామని తెలిపారు. నిందితులను మరోసారి విచారిస్తే దేశవ్యాప్తంగా ఎన్ని కోట్ల రూపాయలు కొల్లగొట్టారు? ముఠా వెనుక ఎవరున్నారు? వంటి కీలక విషయాలు బయటికొస్తాయని చెప్పారు. త్వరలోనే బాధితుల డబ్బు తిరిగి జమ అయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా నిందితులను చాకచక్యంగా పట్టుకున్న పలువురు అధికారుల్ని సీపీ అభినందించారు.

గురుకుల పనివేళలు మార్చండి

- మెస్‌ఛార్జీలను పెంచాలి

హైదరాబాద్, అక్టోబర్ 6 (మనం న్యూస్): గురుకుల పనివేళలను ప్రభుత్వం వెంటనే మార్చాలని గురుకుల సంఘాల జేఏసీ నేతలు డిమాండ్ చేశారు. జేఏసీ నేతలు మామిడి నారాయణ, డాక్టర్ మధుసూదన్, నరసింహులు గౌడ్, గణేశ్, భిక్షంయాదవ్, వేదం తాచారి ఆదివారం సంయుక్త ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో 662 వరకు గురుకుల పాఠశాలలు అద్దె భవనాల్లోనే ఉన్నాయని, విద్యార్థులు మౌలిక వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వమే అంగీకరిస్తున్నదని తెలిపారు. ఇటీవల ప్రభుత్వం మార్చిన పనివేళలు విద్యార్థులు, ఉపాధ్యాయుల సమస్యలను మరింత తీవ్రం చేస్తున్నదని వెల్లడించారు. గతంలో మాదిరిగా పనివేళలను ఉదయం 9 నుంచి 4:30 గంటల వరకు పునరుద్ధరిస్తూ ఉత్తర్వులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇంటిగ్రేటెడ్ గురుకులాల ఏర్పాటును స్వాగతిస్తున్నామని, అయితే ప్రస్తుతం విద్యార్థులకు అందిస్తున్న మెస్ఛార్జీలను పెంచాలని కోరారు. అనేక సమస్యలను ప్రభుత్వానికి నివేదించామని, అయినప్పటికీ స్పందన లేదని వాపోయారు. ఇకనైనా సీఎం రేవంత్రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార, మంత్రులు స్పందించి గురుకుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

ఎస్సి వర్గీకరణ వెంటనే అమలుచేయాలి

మహాదేవపూర్,అక్టోబర్ 06(మనం న్యూస్) : ఎస్సి వరీ్గకరణల అమలు చేయాలని ఎమ్మార్పీఎస్‌మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ మాదిగ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ ఆవరణలోఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం ఆయన మాట్లాడుతూ ఎస్సి లలో ని 56కులాలకు వర్గీకరణ ఫలాలకార్యరూపం అమలు అయ్యేలా చూడాలన్నారు. డీఎస్సి నియామకాల్లో తీవ్ర అన్యాయం జరిగిందని ఆయన ఆరోపించారు. ఆ నియామకాల్లో ఎస్సి ల నియామకాలు నిలుపుదల చేయాలని మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈ నెల 9 న కలెక్టరేట్ ముందు నల్ల జెండాలతో నిరసన కార్యక్రమం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మండలంలోని మాదిగ ఉప కులాల ప్రజలు అధిక సంఖ్యలో ప్రభుత్వాన్ని హెచ్చరించే విదంగా తరలి రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం లో ఎమ్మార్పి ఎస్ నాయకులు మంతిని రవితేజ. చింతకుంట సదానందం. బెల్లంపల్లి ప్రవీణ్ కుమార్. రాము. కొలుగూరి శ్రీకాంత్. కొయ్యల సమ్మయ్య. లింగాల సాగర్. సుశాంత్ , నల్లబూగ బిక్షపతి. తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

చిట్యాల, అక్టోబర్ 6(మనం న్యూస్) : మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చిట్యాల, టేకుమట్ల, మొగుళ్లపల్లి మండలాల్లోని పలు గ్రామాలకు చెందిన 77 మంది లబ్దిదారులకు .26 లక్షల 70వేల రూపాయల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను భూపాలపల్లి ఎమ్మెల్యే సత్యనారాయణ రావు అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ఏ ఒక్కరికి ఇబ్బంది లేకుండా చూడడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు.

పోగొట్టుకున్న మొబైల్ అందజేత

చిట్యాల,అక్టోబర్ 06(మనం న్యూస్) : గిద్ద ముత్తారం గ్రామానికి చెందిన కట్ల సారయ్య కి చెందిన మొబైల్ మే నెలలో తన కిరాణం షాపులో పనిచేస్తూ ఉండగా ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించారని చిట్యాల పోలీస్ స్టేషన్లో దరఖాస్తు ఇవ్వగా సి ఇ ఐ ఆర్ పోర్టల్ ద్వారా ఈరోజు అట్టి మొబైల్ శోధించి ఇప్పించారు. ఫోను దొరక పట్టడం లో కృషి చేసిన ఉమెన్ కానిస్టేబుల్స్ కోమల, మమత కానిస్టేబుల్ లాల్ సింగ్ నీ చిట్యాల ఎస్ఐ జి శ్రవణ్ కుమార్ అభినందించారు.

చిన్నప్పటి నుంచే ఇతిహాసాలు చదివించాలి

చేవెళ్ల, అక్టోబర్ 06(మనం న్యూస్) : రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం లోని చేవెళ్ల మండల కేంద్రం లో తల్లిదండ్రులు తమ పిల్లలకు చిన్నప్పటి నుంచే రామాయణం, మహాభారతం వంటి ఇతిహాసాలు చదివించాలని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త డా. భాస్కర యోగి సూచించారు. హిందూ ధార్మిక సమితి చేవెళ్ల శాఖ ఆధ్వర్యంలో ఆదివారం శ్రీమద్రామాయణ ప్రవచన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ నెల 10 వరకు జరగనున్న ప్రవచనాన్ని బాల రామాయణంతో ప్రారంభించారు. ప్రపంచ దేశాలన్నింటిలో భారత చరిత్ర ఎంతో ప్రాచీనమైనదని తెలిపారు. అనేక దేశాల చరిత్రలు కాలగర్భంలో కలిసిపోయినప్పటికీ భారత చరిత్ర మాత్రం ఇప్పటికీ వర్ధిల్లుతుందంటే ఎంత గొప్పదో అర్థం చేసుకోవచ్చని తెలిపారు. దేశ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

శ్రీరజిని హాస్పటల్ హైదరాబాద్ వారిచే ఉచిత వైద్య శిబిరం

జాజిరెడ్డిగూడెం, అక్టోబర్06(మనం న్యూస్): శ్రీరజిని హాస్పటల్ హైదరాబాద్ వారిచే ఉచిత వైద్య శిబిరం జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామస్తులకు బిపి, షుగర్, స్త్రీల సంబంధిత సమస్యలు, జనరల్ పీజిషియన్ అన్ని రకాల సాధారణ వ్యాధులు, స్పెషలిస్ట్ డాక్టర్‌లచే పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ట్రీట్మెంట్ మెడిసిన్ అందించడం జరిగింది. ఈకార్యక్రమంలో కోమటి సోమయ్య, కుంభం సత్తయ్య, జేరిపోతుల సోమయ్య, బింగి కృష్ణమూర్తి, ఎల్లంల కోమిరెడ్డి, మేకల సత్యనారాయణ, చింత నర్సయ్య,నరహరి,నరేష్,నవీన్,ఉపేందర్,విజయ్, లింగయ్య, వీరయ్య, బీముడు, శ్రీరాములు, నర్సయ్య, ఆశవర్కర్ వసంత, సైదమ్మ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మనం

Follow : @Manamnews

పిడుగుపాటుకు ఇద్దరి మృతి

- హనుమకొండ జిల్లాలోని ఓ పత్తి చేనులో దుర్ఘటన .. ఇంటర్ విద్యార్థిని, యువ రైతు మరణం

హైదరాబాద్/హనుమకొండ, అక్టోబరు 6 : రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఆదివారం మధ్యాహ్నం వర్షం కురువగా.. పిడుగు పాటు వల్ల హనుమకొండ జిల్లాలో ఓ ఇంటర్ విద్యా ర్థిని సహా ఇద్దరు ప్రాణాలు కోల్పోగా, ఐదుగురు గాయపడ్డారు. హనుమ కొండ జిల్లా ఐనవోలు మండలం వెంకటాపురానికి చెందిన కుకట్ల రాజుయాదవ్ (25) దౌతుబాజి శ్రావణి(17), కుకట్ల కోమ ల(రాజుయాదవ్ తల్లి) సహా ఏడుగురు కలిసి గ్రామ శివారులోని పత్తి చేనులో పత్తి ఏరుతున్నారు. అయితే, మధ్యాహ్నం మూడు గం టల సమయంలో భారీ వర్షం పడడంతో అందరూ సమీపంలోని ఓ రేకుల షెడ్డు కిందకి వెళ్లారు. పది నిమిషాల వ్యవధిలో ఆ షెడ్డుపై పిడుగుపడగా అంతా స్పృహ కోల్పోయారు. కాసేపటికి తేరుకున్న కొందరు ఇతరులను లేపేందుకు ప్రయత్నించగా రాజుయాదవ్, శ్రావణి ప్రాణాలు కోల్పోయారు. రాజుయాదవ్ తల్లి తీవ్ర గాయా లతో ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా మిగిలిన వారు స్వల్ప గా యాలతో బయటపడ్డారు. శ్రావణి జనగామ జిల్లా స్టేషన్ఘన్పూర్లో ఇంటర్ సెకండియర్ చదువుతుంది. యువ రైతు అయిన రాజు అవి వాహితుడు. ఇక, మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం నర్సింహులగూడెంలోని గ్రీన్ఫీల్ హైవే క్యాంపు కార్యాలయంలో ఇం జనీర్గా పని చేస్తున్న ఆర్.సింగారం సెల్ఫోన్ మాట్లాడుతుండగా పిడుగుపాటుకు గురై తీవ్రంగా గాయపడ్డాడు. సింగారం స్వస్థలం తమిళనాడులోని వెల్లూరు.. మహబూబాబాద్లోని ఓ ప్రైవేట్ ఆస్పతి ల్లో చికిత్స పొందుతున్న సింగారం పరిస్థితి ప్రస్తుతం విషమంగా ఉంది.

నేడు, రేపు వర్షాలు..

రాష్ట్రంలో సోమ, మంగళవారాల్లో అక్కడక్కడా మోస్తారు వర్షా లు కురిసే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలి పింది. వికారాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, మేడ్చల్, మెదక్, కామా రెడ్డి, సిద్దిపేట, జనగాం, హనుమకొండ, ఖమ్మం, ములుగు, భూపా లపల్లి, జనగాం, వరంగల్, యాదాద్రి జిల్లాలకు సోమవారం ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. కాగా, ఆదివారం జనగామలో 3 సెంటీమీటర్ల వర్షపాతం కురవగా, .భద్రాద్రి జిల్లా దుమ్ముగూడెంలో అత్యధికం గా 40 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.

లిఫ్ట్ పనులు నిజమే

- ఎంవోఈఎఫ్ జాయింట్ కమిటీ ఒప్పుకోలు
- ఎట్టకేలకు గ్రీన్ ట్రిబ్యునల్కు నివేదిక
- అయినా దృష్టిసారించని కాంగ్రెస్ సర్కారు
- లేఖలే తప్ప కేంద్రంపై ఒత్తిడి తేని ప్రభుత్వం

హైదరాబాద్, అక్టోబర్ 6 : ఎన్జీటీ ఆదేశాలకు విరుద్ధంగా ఏపీ ప్రభుత్వం కొనసాగిస్తున్న రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ పనులను అడ్డుకోవాల్సిన కేంద్రమే ఉదాసీనంగా వ్యవహరిస్తున్నది. అడుగడుగునా వత్తాసు పలుకుతున్నది. ప్రాజెక్టు పనులు కొనసా గేందుకు పరోక్షంగా మద్దతునిస్తున్నది. అందుకు కేంద్ర సంస్థ ల వ్యవహారశైలి ఊతమిస్తున్నది. ప్రాజెక్టును మార్చి నెలలో సందర్శిం చి పనులు కొన సాగుతున్నాయని గుర్తించినా ఆ నివేదికను వారం రోజుల కిందటి వరకు ఎన్జీటీకి సమర్పించలేదంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. అదే నివేదికను సమాచారహక్కు చట్టం కింద కోరితే మాత్రం ఐదునెలల ముందుగానే ఇవ్వడం గమ నార్హం. వివరాల్లోకి వెళ్లితే.. ఏపీ ప్రభుత్వం పర్యావరణ అనుమతు ల్లేకుండానే రాయ లసీమ ప్రాజెక్టును చేపట్టిందని నారాయణపేట జిల్లాకు చెందిన ఒకరు ఎన్జీటీని ఆశ్రయించడం, దీనిపై వాస్తవాలను తేల్చేందుకు ఇప్పటికే కేఆర్ఎంబీ ఆధ్వర్యంలో నిపుణుల కమిటీని ఏర్పాటవడం, నివేదికను సమర్పించడం తెలిసిందే. ఆ ప్రాజెక్టు పనుల విషయంలో ఏపీ ప్రభుత్వం చెప్తున్న విషయాలన్నీ అబద్ధమేనని ఆ నివేదిక స్పష్టం చేసింది. దీనిని అనుసరించి పర్యావరణ అ నుమతులు పొందేవరకూ రాయలసీమ ఎత్తిపోతల పథకం పనులను చేపట్టవద్దని, కనీసం డీపీఆర్ తయారీ కోసం కూడా ఎలాంటి తవ్వకాలు, పనులను చేపట్టవద్దని ఎన్జీటీ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. అయినప్పటికీ ఏపీ సర్కారు ఆర్ఎల్ఐఎస్ పనులను కొన సాగించడంతో ఎన్జీటీలో మళ్లీ కోర్టు ధిక్కరణ పిటి షన్ దాఖలైంది. ఈ నేపథ్యంలో ఎన్జీటీ మరోసారి జాయింట్ కమిటీని నియమించి ంది. క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించి నివేదికను అందించా లని కేంద్ర పర్యావరణశా ఖకు చెందిన సైంటిస్టుతోపాటు, మరో ఇద్దరు సభ్యులను కూడా నియమించింది. ఆ కమిటీ ఈ ఏడాది మార్చి నెలలోనే ప్రాజెక్టును సందర్శించింది. అందుకు సంబంధించి న నివేదికను సైతం జూలైలోనే సిద్ధం చేసింది. కానీ. ఎన్జీటీకి ఇవ్వ కుండా తాత్సారం చేస్తూ వచ్చింది. మరోవైపు తెలంగాణకు చెందిన ఒకరు కేంద్ర పర్యావరణశాఖకు ఇదే విషయమై ఆర్టీఐ కింద దర ఖాస్తు చేస్తే మాత్రం అందుకు సంబంధించిన నివేదికను ఇచ్చింది. ప్రాజెక్టు పనులు కొనసాగుతున్నాయని జాయింట్ కమిటీ రిపోర్టు కూడా స్పష్టం చేయడం గమనార్హం. మొత్తంగా ఏపీ కొనసాగిస్తున్న పను లకు కేంద్రమే పరో క్షంగా మద్దతు ఇస్తున్నదని తేలిపోతున్నది. ఇది లా ఉంటే, ఏపీ ప్రభుత్వం ఆర్ఎల్ఐ ఎస్ పనులను కొనసాగి స్తున్నదని గత డిసెంబర్లోనే ఆధారాలతో సహా పలువురు బయ టపె ట్టారు. ఆ వెంటనే హడావుడి చేసిన రాష్ట్ర ప్రభుత్వం ఆ తరువాత ఏమాత్రం పట్టిం చుకోలేదు. ప్రాజెక్టు పనులను అడ్డుకోవాలని కోరు తూ కంటితుడుపుగా కేంద్రానికి, కేఆర్ఎంబీకి లేఖలు రాసి చేతులు దులుపుకున్నది. కానీ ప్రాజెక్టు పనులు నిలిపివేయిం చేలా ఏనాడూ కేంద్రంపై ఒత్తిడి తీసుకువచ్చిన దాఖలాల్లేవు.

గ్రామదేవత ఆలయానికి దారి చూపిన చంద్రబాబు

- నారావారిపల్లెలోని నాగాలమ్మ ఆలయం

తిరుపతి, అక్టోబర్ 6: తన స్వగ్రామంలోని అమ్మవారి ఆలయానికి రాకపోకలు సాగించే భక్తులకు ఇబ్బంది లేకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు ఉదారతతో దారి చూపారు. తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం కందులవారిపల్లె పంచాయతీ నారావారిపల్లెలోని నాగాలమ్మ ఆలయంలో గ్రామస్థులు నిత్యం పూజలు చేస్తుంటారు. ఏటా సంక్రాంతి సందర్భంగా కుటుంబ సమేతంగా స్వగ్రామానికి వచ్చే చంద్రబాబు కూడా నాగాలమ్మకు పూజలు చేయడం ఆనవాయితీ. ఈ ఆలయానికి వెళ్లేందుకు సరైన దారి లేదని స్థానికులు ఇటీవల ఆయన దృష్టికి తీసుకెళ్లారు. అక్కడ రోడ్డు వేసేందుకు ప్రైవేటు స్థలాలు అడ్డుగా ఉండటంతో చంద్రబాబు తానే 90 సెంట్ల విస్తీర్ణాన్ని కొనుగోలు చేశారు. ఆ భూమిలోంచి రాకపోకలకు మార్గం సుగమం చేశారు.

సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా కార్మికవర్గానికి ఐక్యం చేయాలి

- ప్రొ.ప్రభాత్ పట్నాయిక్

విశాఖపట్నం,అక్టోబర్ 06(మనం న్యూస్) : ప్రపంచ కార్మికవరా నికి దిక్సూచి మార్క్సిజం, లెనినజం. లెనిన్ మరణించి 100 సంవత్సరాలు అవుతున్నా ఆయన చూపిన మార్గాన్ని నేడు ప్రపంచ కార్మికవర్గానికి ఆయుధంగా మారి అనేక దేశాల్లో పెట్టుబడిదారీ వ్యవస్థకు వ్యతిరేకంగా, సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా ఉద్యమాలు ఉవ్వెత్తున వెలసాయన్నా రు. ఈ ఉద్యమాలు మరింత పెంచేవిధంగా కార్మికవర్గాన్ని ఐక్యం చేయా లని జె.ఎన్.యు ఢిల్లీ యూనివర్శిటీ ప్రొఫెసర్, ప్రముఖ ఆర్థికవేత్త ప్రభా త్ పట్నాయిక్ అన్నారు. అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో ఆది వారం లెనిన్ శత వర్ధంతి సభ జరిగింది. ఈ సభకు ప్రొ.ప్రభాత్ పట్నా యిక్ ముఖ్యవక్తగా పాల్గొన్నారు. సభ ప్రారంభానికి ముందు లెనిన్ చిత్ర పటానికి ప్రభాత్ పట్నాయిక్ పూలమాలవేయగా, సిపిఎం జాతీయ ప్రధా న కార్యదర్శి సీతారాం ఏచూరి చిత్రపటానికి రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీని వాసరావు, మాజీ ఎమ్మెల్సీ ఎం.వి.ఎస్.శర్మ పూలమాల వేసి నివాలర్పి ంచారు.ఈ సందర్భంగా ప్రొ.ప్రభాత్ పట్నాయిక్ మాట్లాడుతూ సామ్రా జ్యవాదుల మధ్య వైరుధ్యం ఏర్పడి ప్రపంచయుద్ధాలు వచ్చాయన్నారు. వారి మధ్య వచ్చిన ఘర్షన వల్ల 1917లో రష్యాలో సోషలిజం ఏర్పా టుకు దారితీసింది. అప్పటికే జార్చక్రవర్తి ప్రజావ్యతిరేక పాలనకు వ్యతి రేకంగా ఉద్యమం జరుగుతున్న నేపథ్యంలో లెనిన్ సోషలిజం ఏర్పాటు దిశగా మార్క్స్, ఏంగెల్స్ చూపిన సిద్ధాంతాన్ని ఆచణలో పెట్టటానికి తగిన ప్రణాళిక వేసి సోవియట్ యూనియన్ స్థాపించారన్నారు. 1917 తరు వాత అనేక దేశాలు తమ వలసదేశాల నుండి విముక్తి కోసం జరిపిన పోరాటాలు ఉవ్వెత్తున ఎగిసపడి విజయం సాధించాయన్నారు. లెనిన్ కార్మికవర్గ పార్టీ ఎలా ఉండాలో కమ్యూనిస్టు పార్టీ నిర్మాణం చేసి చూపి ంచిన మహోన్నత వ్యక్తి లెనిన్ అని కొనియాడారు. సామ్రాజ్యవాదుల యుద్ధాలు వలన ప్రజల కొనుగోలు శక్తి తగ్గిందన్నారు. నేడు అమెరికా

సామ్రాజ్యవాదం ప్రపంచ దేశాలపై పెత్తనం చెలాయించడానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తుందన్నారు. అందుకు ఇజ్రాయిలను , ఉక్రెయిన్లను వాడుకుంటుందన్నారు. గతేడాది నుండి ఇజ్రాయిల్ పాలిస్తానాపై దాడిచే యడం, అమెరికా అండతో పశ్చిమాసియా దేశాలకు విస్తరించేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తుందన్నారు. రష్యా ఉక్రెయిన్ యుద్ధాం నేటికీ కొన సాగుతునే ఉందన్నారు. చమురు నిక్షేపాలపై అమెరికా పెత్తనం చెలాయి ంచి రష్యా, చెనా వంటి దేశాలను దెబ్బకొట్టాలని చూస్తుందన్నారు. యు ద్ధాలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థకే పెద్ద ప్రమాదం. ఈ యుద్ధాలు నిలుపు దలచేసి శాంతిని నెలకొల్పాల్సిన అవసరం ఎంతెనా ఉందన్నారు. మరో వైపు నయాఉదారవాద విధానాలు ప్రపంచ దేశాలపై తీవ్ర ప్రభావం పడి రది. మార్కెట్లో లాభాలు సంపాదించడంకోసం ప్రజలపై పెద్దఎత్తున భారాలు వేయడంతో పాటు ప్రజలకిచ్చే సంక్షేమ పథకాలకు కోత పడు తున్నాయన్నారు. ప్రభుత్వరంగ సంస్థలు ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్ళి నిరుద్యోగం మరింత పెరుగుతుందన్నారు. నయాఉదారవాద విధానాలవ లన స్థూల జాతీయోత్పత్తి రేటు పెరిగినట్లుగా కన్పిస్తున్నా వ్యవసాయరం గంలో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇతర దేశాల నుండి సరుకులు దిగుమతి చేసుకోవడంతో మనదేశ పంటకు రేటు తగ్గిపోతు న్నది. ఉపాధి రేటు పెరగటంలేదు. భారతదేశంలో జనాభా పెరుగుదుల తో పాటు నిరుద్యోగం కూడా అలాగే పెరుగుతుందన్నారు. పాక్షికమైన ఉపాధితో 95శాతం మంది ఉన్నారన్నారు. ప్రపంచంలో ఫాసిస్టు శక్తులు అధికారంలోకి రావటం, ఆయుధాలపైన, మిలట్రీపైన ఖర్చు పెంచుతు న్నారు. కార్మికులకు, శ్రమజీవుల ఉపాధికి ఖర్చు తగ్గించాయన్నారు. లెని న్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ఉద్యమించాడు. కార్మికవర్గానికి స్వే చ్ఛగా జీవించే సోషలిస్టు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసాడు. లెనిన్ స్ఫూర్తితో అనేక దేశాల్లో సామ్రాజ్యవదానికి వ్యతిరేకంగా, నయా ఉదారవాద విధా నాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు జరుగుతున్నాయి. ఉద్యమాలు జరిగే చోట వామపక్ష భావజాలంతో ఉన్న వారు అధికారంలోకి వస్తున్నారన్నా రని గుర్తుచేసారు.ఈ కార్యక్రమానికి సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం. జగ్గునాయుడు అధ్యక్షత వహించగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాస రావు, మాజీ ఎమ్మెల్సీ ఎం.వి.ఎస్.శర్మ, పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యు లు కె.లోకనాథం, సీనియర్ నాయకులు ఎం. కృష్ణమూర్తి, వి.ఎస్. పద్మనాభ రాజు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డాబి.గంగారావు, ఆర్.కె. ఎస్.వి.కుమార్, బి.పద్మ, బి.ఈశ్వరమ్మ, బి.జగన్, కె.ఎం.శ్రీనివాసరావు, అనకాపల్లి జిల్లా నాయకులు జి.కోటేశ్వరరావు, ఎం.అప్పలరాజు తదిత రులు పాల్గొన్నారు.

ఇసుక కొరత లేదు

- ఆరునెలల అవసరాలకు సరిపడా ఇసుక సిద్ధం
- ఇప్పటివరకు 52 వేల మెట్రిక్ టన్నుల ఇసుక సరఫరా
- జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్
- ఇసుక అక్రమ రవాణాపై కఠిన చర్యలు
- ఎస్పి వకుల్ జిందాల్

విజయనగరం, అక్టోబరు 6(మనం న్యూస్) : ఉచితంగా, అతి సులువుగా ఇసుక పొందే విధానాన్ని ప్రభుత్వం అందుబాటులో తెచ్చిందని, దీనిని వినియోగించు కోవాలని జిల్లా ఎస్పి వకుల్ జిందాల్, జాయింట్ కలెక్టర్ ఎస్.సేతు మాధవన్ కోరా రు. జిల్లాలో ఇసుక కొరత లేదని, వచ్చే ఆరునెలల అవసరాలకు సరిపడా ఇసుక మన కు అందుబాటులో ఉందని జెసి తెలిపారు. అక్రమంగా ఇసుక తవ్వకాలను నిర్వహి ంచినా, అక్రమంగా రవాణా చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పి వకుల్ జిం దాల్ ప్రకటించారు. నూతన ఇసుక పాలసీ, ప్రస్తుతం ఇసుక లభ్యత, సరఫరాపై స్థాని క జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పి వకుల్ జిందాల్, జెసి సేతుమాధవన్ ఆది వారం విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జెసి సేతు మాధవన్ మాట్లాడుతూ ఇసుక సరఫరాపై తాజాగా ప్రభుత్వం నుంచి వచ్చిన మార్గదర్శకాలను వివరించారు. ప్రస్తుతం బొబ్బిలిలో సుమారు 300 మెట్రిక్ టన్నుల ఇసుక అందు బాటులో ఉందని, కావాల్సిన వారికి సరఫరా చేస్తున్నామని చెప్పారు. రవాణా, హేండి ్లంగ్ ఛార్జీలక్రింద మెట్రిక్ టన్నుకు రూ.577 చొప్పున వినియోగదారులు చెల్లించాల్సి ఉందన్నారు. వంగర మండలం కొండచాకరాపల్లివద్ద డిసిల్టింగ్ ప్రక్రియను మొదలు పెట్టామని, ఇక్కడినుంచి సుమారు 70వేల మెట్రిక్ టన్నుల ఇసుక లభిస్తుందని చెప్పా రు. ఇక్కడినుంచి బొబ్బిలి స్టాక్పాయింట్కు తరలించి, వినియోగదారులకు అందుబా టులో ఉంచుతున్నామని తెలిపారు. చీపురుపల్లిలో కూడా త్వరలో కొత్తగా స్టాక్ పాయి ంట్ను ఏర్పాటు చేసి, ఇసుకను సరఫరా చేస్తామన్నారు. తెర్లాం, సంతకవిటి మండ లాల్లో కొత్తగా రెండు ఇసుక రీచ్లను గుర్తించామని, ఈనెల 15 వ తేదీన ఇక్కడ తవ్వ కాలు ప్రారంభిస్తామని తెలిపారు. ఈనెల 16 నుంచి ఇసుక పూర్తిగా అందుబాటులో ఉంటుందని తెలిపారు. మరికొన్ని కొత్త రీచ్లను, డీసిల్టింగ్ కేంద్రాలను గుర్తించామని, అవికూడా త్వరలో అందుబాటులోకి రానున్నాయని తెలిపారు. నెలకు సుమారు 30 వేల మెట్రిక్ టన్నుల చొప్పున, రానున్న ఆరునెలలకు జిల్లాలో సుమారు లక్షా, 80వేల మెట్రిక్ టన్నుల ఇసుక అవసరం ఉంటుందని అంచనా వేశామని, మనకు దాదాపు 2లక్షల మెట్రిక్ టన్నుల ఇసుక లభ్యం కానుందని, దీనివల్ల మనకు భవిష్యత్తులో కూడా ఇసుక కొరత ఉండదని జెసి తెలిపారు.ఇసుకను పూర్తిగా ఆన్లైన్ విధానంలో ఎపి శాండ్ మేనేజ్మెంట్ సిస్టమ్ ద్వారా కేటాయించడం జరుగుతోందని జెసి తెలి పారు. ఇసుక కావాల్సినవారు ఎవరైనా ఈ వెబ్సైట్లోకి వెళ్లి ఇసుకను బుక్ చేసుకో వచ్చని తెలిపారు. వినియోగదారులు సొంతంగా వాహనం తెచ్చుకుంటే, దానిలో ఇసు క నింపి తీసుకువెళ్లవచ్చునని తెలిపారు. అలాగే జిల్లాలో ఆర్టిఓ వద్ద నమోదు చేసు కున్న 175 వాహనాలు, జిపిఎస్ విధానంతో అనుసంధానించబడి అందుబాటులో ఉన్నాయని, వీటి ద్వారా ప్రభుత్వం నిర్ణయించిన రవాణా ఛార్జీలను చెల్లించి ఇసుకను తీసుకువెళ్లవచ్చునని సూచించారు. ఇసుక తవ్వకాలు, సరఫరా, రవాణాపైనా నిరం తరం నిఘా ఉంటుందని స్పష్టం చేశారు. థర్డ్ పార్టీ ద్వారా కూడా ఇసుక సరఫరాపై నిఘా ఉంచుతున్నామని తెలిపారు. ఇసుక పొందడంలో సమస్యలు ఎదురైతే, 24 గం టలూ పనిచేసే జిల్లా స్థాయి ఫెసిలిటేషన్ సెంటర్ను సంప్రదించవచ్చునని సూచిం చారు. జిల్లా కేంద్రానికి సమీపంలోని డెంకాడ స్టాక్ పాయింట్లో కూడా త్వరలో ఇసు క అందుబాటులో ఉంచుతామని తెలిపారు. బల్క్ సప్లై కోసం ఆరు ధరఖాస్తులు వచ్చా యని, వీటిలో రెండింటిని తిరస్కరించామని, మిగిలినవారికి ఇసుక సరఫరా చేస్తామని జెసి వివరించారు. ఇప్పటివరకు సుమారు 52 వేల మెట్రిక్ టన్నుల ఇసుకను ఉచిత ంగా సరఫరా చేసినట్లు తెలిపారు. ప్రైవేటు భూముల్లో ఉన్న ఇసుక మేటలను కూడా అనుమతి తీసుకొని సరఫరా చేయవచ్చునని తెలిపారు.ఎస్పి వకుల్ జిందాల్ మాటా ్లడుతూ, జిల్లాలో ఎక్కడైనా అక్రమంగా ఇసుక తవ్వకాలు జరిపినా, అక్రమంగా ఇసు కను రవాణా చేసి కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. వీరికి భారీగా జరిమానా విధించడంతోపాటు, కేసులు కూడా నమోదు చేస్తామన్నారు. పోలీస్, రెవెన్యూ, మైని ంగ్ అధికారులతో జిల్లా స్టాయి టాస్క్ఫోర్స్ను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. అలాగే అక్రమ మైనింగ్, రవాణాపై నిరంతరం నిఘా వ్యవస్థను ఏర్పాటు చేశామన్నా రు. ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిన, అత్యంత సులువుగా, ఉచితంగా ఇసుక పొం దేవిధానాన్ని వినియోగించుకోవాలని ఎస్పి సూచించారు.

రోజుకు 3టీఎంసీలు!

- రాయలసీమ ఎత్తిపోతలతో భారీ జలదోపిడీ
- ఏకంగా 12 సొరంగాలతో పంప్హౌస్
- కృష్ణానదిలో 18 కిలోమీటర్ల కాలువ
- మొత్తం 111 టీఎంసీల తరలింపే లక్ష్యం
- రాష్ట్ర జలవనరుల నిపుణుల ఆందోళన
- జలదోపిడీపై ప్రభుత్వం మౌనం వీడాలి
- మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ డిమాండ్

హైదరాబాద్, అక్టోబర్ 6 : రాయలసీమ ఎత్తి పోతల ప్రాజెక్టుతో ఏపీ ప్రభుత్వం భారీ జలదోపిడీకి సిద్ధమయ్యింది. శ్రీశైలం ప్రాజెక్టు పూర్తిస్థాయి మట్టం 885 అడుగులు కాగా.. 854 అడుగుల వద్ద వరకు మాత్రమే నీటిని తీసుకునే అవకాశం ఉన్నది. ఏపీ ప్రభుత్వం ఏకంగా 800 అడుగుల డెడ్ స్టోరేజీ వరకు నీటిని తోడేందుకు రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని చేపడుతు న్నది. దీనికోసం ఏకంగా 111 టీఎంసీలను తరలించేందుకు 18 కిలోమీటర్లు కృష్ణానదిలో అప్రోచ్ కెనాల్ తవ్వి భారీ ఎత్తున జలదో పిడీకి పాల్పడుతున్నది. ఎన్జీటీ ఆదేశాలను బేఖాతరు చేస్తూ ఎత్తిపో తల నిర్మాణం దాదాపుగా పూర్తి చేశారు. రాయలసీమ ఎత్తిపోతల పథకం పూర్తిస్థాయిలో ప్రారంభమైతే శ్రీశైలం జలాశయంలో ఎం డాకాలంలో డెడ్ స్టోరేజీలో కూడా నీరు కనిపించని పరిస్థితి వసు ్తందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇందుకు ఏపీ చేపడుతున్న భారీ కాల్వ నిర్మాణమే సాక్ష్యం అని అంటున్నారు. గ్రావిటీ ద్వారా అప్రో చ్ కెనాల్ తవ్వి 12 సొరంగాల ద్వారా పంప్హౌస్కు నీటిని తరలించి.. అక్కడి నుంచి రాయలసీమకు తరలిస్తారు.

అటు సస్యశ్యామలం.. ఇటు నీటికి కటకట..

శ్రీశైలం, సాగర్ ప్రాజెక్టులు ఎక్కువ భా గంలో ఉండడంతో ఏపీ కి కలిసివచ్చింది. కే వలం కాల్వ తవ్వితే చాలు గ్రావిటీ ద్వారా నీ టిని తరలించుకుపోవచ్చు. తెలంగాణ వైపు నీటిని మళ్లించాలంటే ఎత్తిపోతలే శరణ్యం. కృష్ణా ప్రాజెక్టులను పరుగులు పెట్టించాల్సిన కాంగ్రెస్ నేతలు అధికారంలో ఉండి మౌ నంగా ఉండటంపై బీఆర్ ఎస్ ప్రశ్నిస్తున్నారు.

దక్షిణ బంగాళాఖాతంలో ఆవర్తనం

- మరో మూడు రోజులు వర్షాలు

హైదరాబాద్, అక్టోబర్ 6 (మనం న్యూస్): దక్షిణ బంగాళాఖా తంలో ఏర్పడిన ఆవర్తనం కారణంగా ఆదివారం నుంచి నాలుగు రోజుల పాటు రాష్ట్రంలోని పలు జిలా ్లల్లో వర్ష ంతో పాటు గంటకు 30-40కి.మీ వేగంతో బలమైన ఈదురు గాలులు వీచే అవకాశం ఉన్నట్టు వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. జో గులాంబ- గద్వా ల,రంగారెడ్డి, వికా రాబాద్, సంగారెడి, నాగర్కర్నూల్, వనపర్తి, నారాయణపేట, మ హబూ బ్నగర్ జిల్లాల్లో అకడకడ ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురి సే అవకాశం ఉందని హెచ్చరిం చారు. ఆయా జిల్లాలకు ఎల్లోఅలర్ట్ జారీ చేశారు. నేడు మేడ్చల్- మలా జిగిరి,భూపాలపల్లి, హైదరాబాద్, ములుగు, కొత్తగూడెం, మహ బూబా బాద్, సిద్దిపేట, యాదాద్రి, రంగారె డ్డి,వికారాబాద్, సంగారెడ్డి, మహబూ బ్న గర్, జనగామ, నాగర్కర్నూల్, నా రాయణపేట, వరంగల్, హనుమకొం డ, వనపర్తి జిల్లాల్లో వర్షాలు కురుస్తా యన్నారు. గడిచిన 24 గంటల్లో జన గామలో అత్యధికంగా 3.40 సెం.మీ, జోగులాంబ-గద్వాల జిల్లా రాజోలి లో 3.06 సెం.మీ, రాజన్న -సిరి సిల్ల జిల్లా వేములవాడలో 2.52 సెం.మీ, జనగామ జిల్లా బచ్చన్నపేటలో 2.45 సెం. మీ, కామారెడ్డి జిల్లా పిట్లంలో 2.27 సెం.మీ, రామారెడ్డిలో 2.06 సెం.మీ, లింగంపే టలో 1.96 సెం. మీ, పాల్వంచలో 1.87 సెం.మీ, సం గారెడ్డి జిల్లా కంగ్టిలో 2.11 సెం.మీ చొప్పున వర్షపాతం నమోదైనట్టు తెలి పారు.

హేమసుందర్‌కు లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ నేషనల్ అవార్డు

తిరుపతి, విశాఖపట్నం, అక్టోబర్ 6 (మనం న్యూస్) : బహుజన సాహిత్య అకాడమీ లైఫ్ టైమ్ అచీవ్మెంట్ నేషనల్ అవార్డు విశాఖ నగరానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ నేమాల హేమసుం దరరావు అందుకున్నారు. తిరుపతిలోని సీపీఐ జిల్లా కార్యాలయం భైరాగి పట్టెడ వద్ద నున్న గంధమనేని శివ య్య కృష్ణారెడ్డి భవన్లో ఆదివారం జరిగిన అకాడమీ 8వ సౌత్ ఇండియా కాన్ఫరెన్స్ లో ఈ అవార్డును హేమసు ందర్ కు ముఖ్య అతిథులు అందచేసి అభినందనలు తెలిపారు. అకాడమీ జాతీయ అధ్యక్షుడు రాధాకృష్ణ నల్లా, సౌత్ ఇండియా జనరల్ సెక్రటరీ, కాన్ఫరెన్స్ కన్వీనర్ జి.విష్ణువర్ధన్ వి విధ రాష్ట్రాలకు చెందిన అకాడమీ ప్రతినిధులు సభ్యులు ఇతర అవార్డు గ్రహీతలు పాల్గొన్నారు.

గాజాలో మసీదుపై దాడి... 26 మంది మృతి

టెల్ అవీవ్, గాజా, అక్టోబరు 6: సెంట్రల్ గాజా డెయిల్ అల్ బలాహ్ పట్టణంలోని అల్ అక్సా ఆసుపత్రికి సమీపంలో ఉన్న మసీ దుపై ఇజ్రా యెల్ జరిపిన వైమానిక దాడిలో 26 మంది చనిపో యారు. మరోవైపు హమాస్ దాడి జరిపిఏడాది అయిన సందర్భం గా గాజా సమీప ప్రాంతా ల్లో ఇజ్రాయెల్ అదనపు బలగాలను మో హరించింది. అయినా గాజా నుం చి ఇజ్రాయ్పెకి రాకెట్లు దూసుకు వ చ్చాయని ఐడీఎఫ్ తెలిపింది. ఇజ్రా యెల్ దక్షిణభాగంలోని బీర్షెబా ప్రాం తంలో జరిగిన ఉగ్రవాదులదాడిలో ఒకరు చనిపోయా రు. పలువురు గా యపడ్డారు. ఉగ్రవాదిని ఇజ్రాయెల్ బలగాలు కాల్చి చంపాయి. మరోవై పు, ఇరాన్కు మరో కోలుకోలేని దెబ్బ తగి లింది. బీరుట్లో ఇజ్రాయెల్ జరి పిన వైమానిక దాడిలో ఇరానియన్ రెవల్యూషనరీ గారడ్స్ కార్ప్స్(ఐఆ ర్జీసీ) ఖుడ్స్ ఫోర్స్ చీఫ్ ఇస్మాయి ల్ ఖానీ హతమయ్యాడు. నస్రల్లా మర ణం తర్వాత హిజ్బుల్లా కొత్త చీఫ్గా బా , ధ్యతలు హాషిమ్ సఫీద్దీన్తో ఇస్మాయిల్ ఖానీ భేటీ అయి నప్పుడే ఇజ్రాయెల్ దాడి చేసి ఇద్దరినీ మట్టుబెట్టిందని ప్ర చారం జరుగుతోంది. ఇరాన్ తరపున ఇజ్రాయ్పె పోరాడుతోన్న హిజ్బుల్లా, హమాస్, హూతీ, ఇతర మిలీషియా గ్రూపుల సమన్వయ పనులను ఇస్మా యిల్ ఖానీయే చూస్తున్నారు. అయితే దీనిపై ఇరాన్, హిజ్బు ల్లాల నుంచి అధికారిక ప్రకటన వెలువడలేదు. ఇదిలా ఉండగా, గాజాలో దాడుల నేపథ్యంలో ప్రపంచ దేశాలు ఇజ్రా యెల్కు ఆయు ధాల సరఫరాను నిలి పివేయాలన్న ఫ్రాన్స్ అధ్యక్షుడు మ్యా క్రాన్ నెత న్యాహు మండిపడ్డారు. ఇరా న్ ప్రేరేపిత అరాచక శక్తులతో తాము ఏకకాలంలో ఏడు చోట్ల పోరాటం చేస్తుంటే ఆయుధాల సరఫరా నిలిపివే స్తామనడం సిగ్గుచేటన్నారు.

నక్సలిజంపై కేంద్రం ఉక్కుపాదం..

మొదటి పేజీతరువాయి...

చేశారు. '31 మార్చి 2026 మావోయిస్టులకు చివరి రోజు. అప్పటికి వామపక్ష తీవ్రవాద రహిత భారత్ను చూస్తాం. బస్తర్ మళ్లీ అందంగా, శాంతియుతంగా మారుతుంది.' అన్నారు. షా ప్రకటన చేసి నెలరోజులు కాకముందే ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. గత శుక్రవారం నారాయణ్‌పూర్– దంతేవాడ అడవుల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 31 మంది మావోయిస్టులు మృతిచెందారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టిన కేంద్రం తన ఆపరేషన్లను ముమ్మరం చేసింది. ఈ ఏడాది అక్టోబర్ 5 వరకు 202 మంది నక్సల్స్ హతమయ్యారని కేంద్ర హోంశాఖ ప్రకటించింది. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో 14,400 కి.మీ పొడవైన రోడ్లతోపాటు 6,000 మొబైల్ టవర్లు నిర్మించినట్టు కేంద్రం వెల్లడించింది.

నేడు అమిత్ షా కీలక భేటీ

దేశంలోని వామపక్ష తీవ్రవాద ప్రభావిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ప్రధాన కార్యదర్శులు, డీజీపీలతో కేంద్ర హోంమంత్రి అమిత్ షా సోమవారం సమావేశంకానున్నారు. న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జరిగే ఈ సమావేశంలో ఏపీ, తెలంగాణ, బీహార్, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, ఒడిశా, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన ముఖ్యమంత్రులు, అధికారులు హాజరవుతారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, సీఎస్ శాంతికుమారి, డీజీపీ జితేందర్, ఏపీ హోం మంత్రి వంగలపూడి అనిత, సీఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్, డీజీపీ ద్వారకా తిరుమలరావు హాజరుకానున్నట్టు సమాచారం. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డితోపాటు సీఎస్, డీజీపీ, ఏపీ హోమంత్రి అనితతోపాటు సీఎస్, డీజీపీ ఆదివారం రాత్రికే ఢిల్లీ చేరుకున్నారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోమవారం సాయంత్రానికి ఢిల్లీ చేరుకునే అవకాశం ఉంది.

దంతేశ్వరి ఫైటర్స్.. బ్యాకప్

ఛత్తీస్‌గఢ్‌లో దంతేశ్వరి ఫైటర్స్.. ఎన్‌కౌంటర్లలో కీలక పాత్ర పోషిస్తున్నారు. డీఆర్జీ (డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్)గా పిలిచే ఈ మహిళా

కమెండోలు సాయుధ బలగాలకు బ్యాక్పగానూ పనిచేయడం విశేషం. మూడు రోజుల కిందట నారాయణపూర్, దంతెవాడ అడవుల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 31 మంది మావోయిస్టులు మరణించారు. ఈ ఎన్‌కౌంటర్‌లో సుమారు 1200 మంది జవాన్లు పాల్గొన్నారు. వీరిలో దంతెవాడ జిల్లాకు చెందిన దంతేశ్వరి ఫైటర్స్ కూడా పాల్గొన్నారు. యాంటీ నక్సల్స్ ఆపరేషన్లో భాగంగా దంతెవాడ జిల్లాలో 60 మంది మహిళా కమెండోలతో దంతేశ్వరి ఫైటర్స్‌ను ఏర్పాటు చేశారు. వీరిలో లొంగిపోయిన నక్సల్స్‌తో పాటు స్థానిక యువత ఉన్నారు. శుక్రవారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఈ మహిళా కమెండోలు కూడా పాల్గొన్నారు. ఎన్‌కౌంటర్ ముగిసిన తర్వాత మావోయిస్టుల మృతదేహాల తరలింపులోనూ మహిళలు కీలక పాత్ర పోషించినట్లు తెలిసింది.

మరో ఏడుగురు మావోయిస్టుల మృతదేహాల గుర్తింపు

ఛత్తీస్‌గఢ్ ఎన్‌కౌంటర్‌లో మృతిచెందిన 31 మంది మావోయిస్టుల్లో మరో ఏడుగురిని దంతెవాడ పోలీసులు ఆదివారం గుర్తించారు. ఈ ఏడుగురిలో రూ.5 లక్షల చొప్పున రివార్డు ఉన్న సుక్కు యాదవ్, విజయ్, సోహాన్, సుదర్ దౌడైతో పాటు కొర్రమ్ సోనూ, జమ్లీ ఉన్నారు. శనివారమే 16 మంది మావోయిస్టుల మృతదేహాలను గుర్తించి వారిపై ఉన్న రివార్డులను పోలీసులు వెల్లడించారు. ఇప్పటి వరకు మొత్తం 23 మందిని గుర్తించగా.. మరో 8 మందిని గుర్తించాల్సి ఉందని పోలీసులు తెలిపారు. వారి వివరాలు తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు మిగిలిన 8 మంది మృతదేహాల్లో ముఖ్య నేతలు ఎవరైనా ఉన్నారా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

చెన్నై మెరీనా బీచ్‌లో విషాదం

చెన్నై, అక్టోబరు 6 : అసలే ఆదివారం.. పైగా బీచ్‌లో మెగా ఎయిర్‌షో..! ఇంకేముంది ఉదయం 8గంటల నుంచే చెన్నై మెరీనా బీచ్‌కు జనం పోటెత్తారు. చెన్నైతోపాటు చుట్టుపక్కల ప్రాంతాల వారూ లక్షలాదిగా తరలిరావడంతో బీచ్‌కు వెళ్లే దారులన్నీ జనంతో కిటకిటలాడాయి. చూస్తుండగానే ఇసుకేసినా రాలనంతగా సుమారు 15లక్షల మంది పోగయ్యారు..! మరోవైపు విపరీతమైన ఎండ.. భరించలేని ఉక్కపోత.. సరిగా ఊపిరి కూడా తీసుకోలేని పరిస్థితి..! ఈ పరిస్థితుల్లో ఎయిర్షో ప్రారంభమైన కొద్దిసేపటికే చూస్తుండగానే సుమారు 230 వరకూ సొమ్మసిల్లి పడిపోయారు. దీంతో వైద్య సిబ్బంది కొందరికి అక్కడే చికిత్స అందించారు. సుమారు వంద మందిని మెరుగైన చికిత్స నిమిత్తం అంబులెన్స్‌ల్లో ఓమండూరార్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ క్రమంలో తీవ్ర అస్వస్థతకు గురై ఐదుగురు దుర్మరణం పాలయ్యారు. వంద మంది వరకూ చికిత్స పొందుతున్నారు. ఎయిర్షో మధ్యాహ్నమే ముగిసినప్పటికీ.. జనం లక్షలాదిగా తరలిరావడంతో ట్రాఫిక్ సాయంత్రం వరకూ కొనసాగింది. సొమ్మసిల్లి పడిపోయినవారిని అంబులెన్సుల్లో ఆస్పత్రికి తరలించడం కష్టంగా మారింది. బీచ్ సమీపంలోని లైట్హౌస్ మెట్రో స్టేషన్, వెళచ్చేరి వద్ద ఉన్న ఎంఆర్టీఎస్ రైల్వేస్టేషన్లు జనంతో కిక్కిరిసిపోయాయి. కాగా, అంతకుముందు మీడియాలో మెరీనా బీచ్ వద్ద తొక్కిలాట జరిగినట్టు వదంతులు వ్యాపించడంతో ఒకింత ఆందోళన నెలకొంది. ఎయిర్షోకు లక్షలాదిమంది వస్తారని తెలిసినా... డీఎంకే ప్రభుత్వం తగిన వసతులు కల్పించకపోవడం వల్లే ఐదుగురు ప్రాణాలు కోల్పోయారని అన్నాడీఎంకే నేత, మాజీ మంత్రి డి.జయకుమార్ ఆరోపించారు. వారి మృతికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు.

కన్నులపండువగా ఎయిర్ షో

భారత వైమానిక దళం 93వ ఏట అడుగిడిన సందర్భంగా చెన్నై మెరీనా తీరంలో ఆదివారం నిర్వహించిన విన్యాసాలు కన్నుల పండుగలా సాగాయి. ఈ ప్రదర్శనను వీక్షించేందుకు సుమారు 15 లక్షల మందికిపైగా తరలివచ్చారు. దీంతో ఇదొక ప్రపంచ రికార్డుగా 'లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించుకుంది. ఆదివారం 11 గంటలకు ప్రారంభమైన ఈ విన్యాసాలు రెండు గంటలపాటు చూపరులను కట్టిపడేశాయి. తొలుత ఎం17 రకానికి చెందిన రెండు హెలికాప్టర్లు మెరుపువేగంతో ఆకాశంలో చక్కర్లు కొట్టాయి. ఆ తర్వాత ఆకాశగంగా బృందం సభ్యులు ఉగ్రవాదుల నుంచి బందీలను విడిపించే విన్యాసాన్ని ప్రదర్శించారు. ఆరుగురు వీరులు పారాచూట్ల సాయంతో 2వేల అడుగుల ఎత్తు నుంచి జాతీయ పతకాన్ని చేతపట్టుకుని కిందకు దూకడం విస్మయపరచింది. రఫేల్, హార్వర్డ్, తేజస్, మిగ్ రకం యుద్ధ విమానాలతో చేసిన విన్యాసాలు అబ్బురపరిచాయి. త్వరలో వైమానిక దళంలో చేరనున్న హెచ్టీటీ 40 రకం విమానం చేసిన విన్యాసం కూడా చూపరులను మైమరపించింది. ఈ విన్యాసాలను తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్, ఆయన సతీమణి దుర్గా స్టాలిన్, ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్, వైమానిక దళం ఉన్నతాధికారి చీఫ్ మార్షల్ ఏపీ సింగ్ ప్రత్యేక వేదికపై నుంచి తిలకించారు.

భారత్‌కు ముయిజ్జు

న్యూఢిల్లీ, అక్టోబరు 6: మాల్దీవుల అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జు ద్వైపాక్షిక చర్చల కోసం తొలిసారి భారత్లోకి అడుగుపెట్టారు. సుమారు 12 మంది మంత్రులు, సీనియర్ అధికారులతో ఆదివారం న్యూఢిల్లీ చేరుకున్న ముయిజ్జును కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి కీర్తివర్ధన్ సింగ్ స్వాగతించారు. ఇంతకు ముందు జూన్లో ప్రధాని నరేంద్ర మోదీ ప్రమాణ స్వీకారోత్సవానికి ముయిజ్జు హాజరయ్యారు. ఈసారి భారత్‌లో ఐదు రోజులు పర్యటించనున్న ముయిజ్జు.. రాష్ట్రపతి ద్రౌపదిముర్ము, ప్రధాని మోదీతో సమావేశంకానున్నారు. ముంబై, బెంగళూరులో జరిగే పలు కార్యక్రమాల్లోనూ పాల్గొంటారు. ప్రధానిమోదీతో ముయిజ్జు సోమవారం సమావేశంకానున్నారు. గతేడాది నవంబరులో ముయిజ్జు మాల్దీవుల అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి భారత్తో ఆ దేశ సంబంధాలు దెబ్బతిన్నాయి. చైనా మద్దతుదారుగా పేరొందిన ముయిజ్జు.. తమ దేశంలోని భారత సైనికులను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాగా న్యూఢిల్లీ బయలుదేరే ముందు బీబీసీతో మాట్లాడిన ముయిజ్జు.. ఆర్థిక సంక్షోభంలో ఉన్న మాల్దీవులకు భారత్ అండగా ఉంటుందన్న ఆశాభావం వ్యక్తంచేశారు.

ఈసారీ వడ్డీ రేట్లు యథాతథమే!

నేటి నుంచి ఆర్బీఐ ఎంపీసీ భేటీ

ముంబై: దేశంలో కీలక వడ్డీ రేట్లు ఇప్పట్లో తగ్గే సూచనాలు కనిపించడం లేదు. సోమవారం నుంచి మూడు రోజుల పాటు భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్బీఐ) గవర్నర్ శక్తికాంత దాస్ అధ్యక్షతన జరిగే ద్రవ్య పరపతి విధాన కమిటీ (ఎంపీసీ) సమావేశంలోనూ కీలక రెపో రేటు తగ్గించే అవకాశం లేదని ఆర్థిక నిపుణుల అంచనా. ఈ నెల 9న (బుధవారం) ఆర్బీఐ గవర్నర్ దాస్.. ఎంపీసీ భేటీ వివరాలను మీడియాకు వివరిస్తారు. గత ఏడాది ఫిబ్రవరి నుంచి ఆర్బీఐ రెపో రేటును 6.5 శాతం వద్దే కొనసాగిస్తోంది. పరిస్థితులు అనుకూలిస్తే డిసెంబరులో జరిగే ఎంపీసీ సమావేశంలోనే రెపో రేటు పావు శాతం మేర తగ్గించే అవకాశం ఉందని నిపుణుల అంచనా.

మోదీజీ.. రుణమాఫీ లెక్కలివిగో..

రైతుల ఖాతాల్లో 17,869 కోట్లు వేశాం

22 లక్షలమందిని రుణ విముక్తుల్ని చేశాం

మాఫీపై మీ వ్యాఖ్యలు చాలా బాధాకరం

రాష్ట్ర ప్రభుత్వ వెబ్సైట్లో పూర్తి వివరాలు

ప్రధానికి సీఎం రేవంత్ బహిరంగ లేఖ

హైదరాబాద్, అక్టోబరు 6 (మనం న్యూస్): ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలు తప్పుడు హామీలు ఇస్తాయని.. కాంగ్రెస్ పార్టీ మాత్రం ఇచ్చిన హామీలు అమలు చేసి చూపుతుందని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు రుణమాఫీ చేస్తామని రైతులకు హామీ ఇచ్చామని, అధికారంలోకి వచ్చాక దాన్ని నిలబెట్టుకున్నామని తెలిపారు. కేవలం 27 రోజుల వ్యవధిలోనే 22,22,067 మంది రైతుల ఖాతాల్లో రూ. 17,869.22 కోట్లు జమచేసి రైతులను రుణవిముక్తులను చేశామని వివరించారు. ఈ మేరకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి రాసిన లేఖలో పేర్కొన్నారు. మహారాష్ట్రలో శనివారం నిర్వహించిన బహిరంగ సభలో మోదీ మాట్లాడుతూ.. తెలంగాణలో రైతులకు రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ బూటకపు హామీ ఇచ్చిందని, ఈనాటికీ రైతులు రుణమాఫీ కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. ఈ విమర్శలపై సీఎం రేవంత్రెడ్డి ఆదివారం స్పందించారు. 'మీరు చేసిన ప్రకటన చూసి

ఆశ్చర్యపోయాను. వాస్తవ విరుద్ధంగా ఉన్న మీ ప్రకటన చాలా బాధ కలిగించింది' అని రేవంత్‌రెడ్డి ప్రధాని మోదీకి రాసిన లేఖలో పేర్కొన్నారు. ఆ లేఖను ట్విటర్‌లో పోస్ట్ చేశారు. రుణమాఫీపై వాస్తవాలు, గణాంకాలను లేఖలో వివరించారు. 22.22 లక్షల మంది రైతులకు రూ.17,869 కోట్ల పైచిలుకు నిధులు విడుదల చేసి, 2 లక్షల వరకు రుణవిముక్తులను చేసినట్లు లేఖలో పేర్కొన్నారు. వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం దృఢ సంకల్పంతో పని చేస్తోందని తెలిపారు.

రైతులపై ఆర్థిక భారాన్ని, అప్పుల ఒత్తిడిని తగ్గించి.. రాష్ట్ర వ్యవసాయ ఉత్పాదకతకు దోహదపడేలా వారికి అండగా నిలబడుతున్నట్లు రేవంత్రెడ్డి వెల్లడించారు. రూ.2 లక్షలకు మించి రుణ బకాయిలున్న అన్నదాతలు కూడా ఉన్నారని.. వారు 2 లక్షలకు పైన ఉన్న మొత్తాన్ని చెల్లించిన తర్వాత, వారికి కూడా రూ.2 లక్షలు మాఫీ చేస్తామని హామీ ఇచ్చినట్లు స్పష్టంచేశారు. రాష్ట్రంలో అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేసేందుకు రూ.31 వేల కోట్లు వెచ్చించనున్నట్లు లేఖలో పేర్కొన్నారు. 'రైతులపై ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు మీ మద్దతు చాలా అవసరం. రైతుల సంక్షేమానికి, రాష్ట్రంలో వ్యవసాయరంగ అభివృద్ధికి మీ సహాయ సహకారాలు ముఖ్యం. రైతుల ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీయకుండా, కష్టపడి పనిచేసే రైతాంగంలో విశ్వాసాన్ని పెంపొందించడానికి మీరు, మేము కలిసి కృషి చేద్దాం' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రధానికి విజ్ఞప్తి చేశారు. పూర్తి పారదర్శకత కోసం రుణమాఫీకి సంబంధించిన పూర్తి వివరాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అధికారిక వెబ్సైట్లో అందుబాటులో ఉంచినట్లు ప్రధాని దృష్టికి తీసుకెళ్లారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంకితభావంతో చేస్తున్న ప్రయత్నాలు రైతుల సంక్షేమానికి దోహదపడతాయని ధృడంగా నమ్ముతున్నట్లు సీఎం పేర్కొన్నారు. తెలంగాణలో రైతుల సంక్షేమాన్ని ప్రోత్సహించే ప్రయత్నంలో భాగస్వాములు కావాలని, పూర్తి సహకారం అందించాలని ప్రధానమంత్రి మోదీకి సీఎం విజ్ఞప్తి చేశారు.

దశ మాఫీ తేదీ రైతుల ఖాతాలు బదిలీ చేసిన నగదు రైతుల కేటగిరీ

ఒకటో దశ 18 జులై 2024 11,34,412 రూ. 6,034.97 కోట్లు లక్ష వరకు

రెండో దశ 30 జులై 2024 6,40,823 రూ. 6,190.01 కోట్లు 1.50 లక్షల వరకు

మూడో దశ 15 ఆగస్టు 2024 4,46,832 రూ. 5,644.24 కోట్లు 2 లక్షల వరకు

మొత్తం 22,22,067 17,869.22 కోట్లు

మీ పాత స్పీచ్‌లు వైఫల్యాలను కప్పిపుచ్చలేవు..

న్యూఢిల్లీ, అక్టోబరు 6: భారత ఆర్థిక వ్యవస్థకు మోడీనామిక్స్ ఒక శాపంగా మారిందని, వారి పాత స్పీచ్‌లు బీజేపీ వైఫల్యాలను కప్పిపుచ్చలేవని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అన్నారు. భారత ఆర్థిక వృద్ధిపై ట్విట్టర్ వేదికగా స్పందించిన ఆయన బీజేపీపై తీవ్ర విమర్శలు చేశారు. ఈ సందర్భంగా ఆయన.. మీ పాత ఉపన్యాసాలలోని అదే స్పీచ్‌లు భారత ఆర్థిక వ్యవస్థలోని వైఫల్యాలను కప్పిపుచ్చలేవని సంచలన వ్యాఖ్యలు చేశారు. నిత్యావసరాల ధరలు 2014 నుంచి ఇప్పటివరకు దాదాపు 241 శాతం పెరిగాయని, జీడీపీ పరంగా గృహ రుణాలు 40 శాతం ఆల్ టైమ్ గరిష్ట స్థాయిలో ఉన్నాయని, సేవింగ్స్ 50 ఏళ్ల కనిష్టానికి చేరాయని తెలిపారు. అలాగే బీజేపీ విధించిన ధరల పెరుగుదల, అసంఘటిత రంగం నాశనమే ఈ గందరగోళానికి కారణమని మండిపడ్డారు. అంతేగాక ఈ పదేళ్లలో 'మేక్ ఇన్ ఇండియా' అద్భుతంగా విఫలమైందని, ఎందుకంటే కాంగ్రెస్–యుపీఏ కాలంలో భారతదేశంలో పెరిగిన ఎగుమతుల లాభాలు మీ విధానాల ద్వారా విస్మరించబడ్డాయని అన్నారు. ఇక సూరత్లోని వజ్రాల కార్మికులు తీవ్రమైన సవాళ్లను ఎదుర్కొంటున్నారని, కార్మికుల జీతాలు 30 శాతం వరకు తగ్గించబడ్డాయని తెలిపారు. అంతేగాక ప్రధాన డైమండ్ యూనిట్లు వారానికి 4 రోజులు మాత్రమే పనిచేయవలసి వస్తుందని, గత 6 నెలల్లో 60 మందికి పైగా వజ్రాల కార్మికులు ఆత్మహత్య చేసుకున్నారని వివరించారు. ఎమ్‌జీఎన్ఆర్ఈజీఏ పై కాంగ్రెస్ పార్టీని కార్నర్ చేసేందుకు.. ఈ పథకానికి ఎక్కువ నిధులు కేటాయించడంలో ఉద్దేశపూర్వకంగా విఫలమయ్యారని ఆరోపించారు. ఇక భారత ఆర్థిక వ్యవస్థకు 'మోడీనామిక్స్' శాపం అయ్యిందని ఖర్గే రాసుకొచ్చారు.

రాహుల్ మండిపాటు

మరోవైపు, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ.. బీజేపీ ప్రభుత్వంపై ఆరోపణలు గుప్పించారు. 'గోవాలో బీజేపీ ఉద్దేశపూర్వకంగా మతపరమైన ఉద్రిక్తతలు సృష్టిస్తోంది. అక్కడ సామరస్యం దెబ్బతింటోంది. దీనికి కారణం కాషాయ పార్టీనే. గోవాలో బీజేపీ వ్యూహమేంటో స్పష్టమవుతోంది. పర్యావరణ నిబంధలను ఉల్లంఘిస్తోంది. అక్కడి ప్రాంతాలను దోచుకుంటోంది. ప్రజలను విభజించేందుకు ప్రయత్నిస్తోంది. ఇది గోవా సామాజిక వారసత్వంపై దాడి చేయడమే అవుతుంది' అన్నారు.

అమెరికాకు మంత్రి జూపల్లి

రేపు లాస్ఎంజెల్స్, 9,10న లాస్వెగాస్

11న అట్లాంటాలో జరిగే కార్యక్రమాలకు మంత్రి హాజరు

హైదరాబాద్, అక్టోబరు 6 (మనం న్యూస్): అమెరికా ఐమెక్స్–2024 పేరిట లాస్‌వేగాస్‌లో జరుగనున్న అతిపెద్ద వాణిజ్య ప్రదర్శనలో పాల్గొనేందుకు పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అమెరికా వెళ్లారు. దుబాయ్‌లో బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొన్న అనంతరం ఆయన ఆదివారం అమెరికా చేరుకున్నారు. సోమవారం వాషింగ్టన్ డీసీ వెళతారు. 8న లాస్ఎంజెల్స్, 9,10న లాస్‌వేగాస్, 11న అట్లాంటాలో నిర్వహించే పర్యాటక ప్రోత్సాహక కార్యక్రమాలు, రోడ్‌షోల్లో మంత్రి పాల్గొంటారు. ప్రపంచ నలుమూలల నుంచి వచ్చే సరఫరాదారులు, కొనుగోలుదారులను ఒకచోట చేర్చే అంతర్జాతీయ గమ్యస్థానంగా ఐమెక్స్ నిలవనుంది. అమెరికా ఐమెక్స్ అతిపెద్ద వాణిజ్య ప్రదర్శనలో అమెరికా, ఇండియా, కెనడా, మెక్సికో, బ్రెజిల్, దుబాయ్ సహా పలు దేశాలు పాల్గొననున్నాయి. ఈ సందర్భంగా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమంలో మంత్రి జూపల్లి పాల్గొని ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో పర్యాటక రంగంలో పెట్టుబడుల అవకాశాలపై చర్చిస్తారు. అలాగే అక్కడ ఉన్న ప్రవాసీ తెలంగాణ కుటుంబాలు నిర్వహించే బతుకమ్మ వేడుకల్లో మంత్రి జూపల్లి పాల్గొంటారని, 12న ఆయన భారత్ తిరిగి చేరుకొంటారని అధికారులు పేర్కొన్నారు.

బీజేపీ రాష్ట్రాల్లో ఉచిత కరెంటు ఇస్తారా?

న్యూఢిల్లీ, అక్టోబరు 6: దేశంలో బీజేపీ, దాని మిత్రపక్షాలు అధికారంలో ఉన్న 22 రాష్ట్రాల్లో ఉచిత కరెంటు ఇస్తారా అని ప్రధాని మోదీకి ఆప్ అధినేత, మాజీ సీఎం కేజ్రీవాల్ సవాల్ విసిరారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు ముందే ఆయా రాష్ట్రాల్లో ఉచితంగా కరెంటు ఇస్తే బీజేపీ తరఫున తాను ఎన్నికల ప్రచారం చేస్తానని ప్రకటించారు. ఫిబ్రవరిలో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాల్సి ఉందని.. దమ్ముంటే మహారాష్ట్ర, జార్ఖండ్లతో పాటే ఢిల్లీకీ నవంబరులో ఎన్నికలు జరపాలని మరో సవాల్ విసిరారు. ఆదివారం ఆయన ఢిల్లీలో నిర్వహించిన 'జనతా కీ అదాలత్' ర్యాలీలో ప్రసంగించారు. తన చేతిలో ఆరు స్వీట్ల ప్యాకెట్ పట్టుకున్నారు. ఈ ఆరూ ఢిల్లీ ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పథకాలు.. ఉచిత విద్యుత్, ఉచిత నీరు, బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, వృద్ధులకు ఉచిత యాత్ర, ఉచిత ఆరోగ్యం, ఉచిత విద్య. తన చేతిలో ఉన్నటువంటి ప్యాకెట్లే ప్రజలకు పంచుతామని.. వాటిని వారు ప్రసాదంగా స్వీకరించాలని పిలుపిచ్చారు. పొరపాటున బీజేపీకి ఓటేస్తే ఈ ఉచిత ప్రయోజనాలు ఆగిపోతాయని హెచ్చరించారు. బీజేపీ అధికారంలోకి వస్తే ఢిల్లీ రవాణా సంస్థ, ప్రభుత్వ స్కూళ్లు, ఆస్పత్రులను ప్రైవేటుకు అప్పగిస్తారని అన్నారు. రాష్ట్రాల్లో బీజేపీ 'డబుల్ ఇంజన్' ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆరోపించారు. 'డబుల్ ఇంజన్ ప్రభుత్వాలంటే.. రెట్టింపు దోపిడీ, రెట్టింపు అవినీతి.. ద్రవ్యోల్బణం, నిరుద్యోగమే' అని కేజ్రీవాల్ అన్నారు. తాను జైల్లో ఉన్నప్పుడు ఇన్సులిన్ ఆపేశారని.. కిడ్నీలు దెబ్బతిని తాను మరణించేవాడినని అన్నారు.

ఢిల్లీ చేరిన సీఎం రేవంత్

ఉగ్రవాద నియంత్రణ సదస్సులో పాల్గొననున్న ముఖ్యమంత్రి

వరద, ఇతర సాయాలపై కేంద్ర మంత్రులను కలిసే అవకాశం

హైదరాబాద్, అక్టోబరు 6 (మనం న్యూస్): ఉగ్రవాద నియంత్రణ అంశంపై కేంద్ర హోం శాఖ ఆధ్వర్యంలో సోమవారం జరిగే సదస్సులో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి న్యూఢిల్లీ వెళ్లారు. ఆదివారం సాయంత్రమే ఆయన దేశ రాజధాని చేరుకున్నారు. సీఎంతోపాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, హోం శాఖ ఉన్నతాధికారులు ఈ సదస్సులో పాల్గొంటారు. ఈ సదస్సు అనంతరం ముఖ్యమంత్రి పలువురు కేంద్ర మంత్రులను కలిసే అవకాశం ఉంది. భారీ వర్షాలు, వరదలు వల్ల రాష్ట్రంలో జరిగిన నష్టానికి అదనపు సాయం కోరడంతోపాటు, రాష్ట్రానికి సంబంధించిన వివిధ అంశాలపై కేంద్ర మంత్రులతో చర్చిస్తారు. కేంద్ర మంత్రుల అపాయింట్‌మెంట్ దొరికితే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, వివిధ శాఖల మంత్రులు కూడా సోమవారం ఢిల్లీ వెళతారని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. కేంద్ర మంత్రులు తమను కలిసేందుకు సమయం ఇవ్వకపోతే సీఎం రేవంత్ సోమవారం రాత్రే రాష్ట్రానికి తిరుగు ప్రయాణమవుతారు. కాగా, హరియాణా, జమ్మూకశ్మీర్ ఎన్నికల ఎగ్జిట్‌పోల్స్ కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా వెల్లడైన నేపథ్యంలో.. పార్టీ పెద్దలను కలిసి సీఎం రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు చెబుతారని సమాచారం. అలాగే, మంత్రివర్గ విస్తరణ, నామినేటెడ్ పోస్టుల భర్తీ, హైడ్రా కార్యకలాపాలు, మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యల దుమారం తదితర అంశాలపై కూడా పార్టీ పెద్దలతో సీఎం చర్చించే అవకాశముంది.

భోపాల్‌లో రూ.1,814 కోట్ల డ్రగ్స్ స్వాధీనం

907 కేజీల మెఫెడ్రోన్ సీజ్ చేసిన గుజరాత్ ఏటీఎస్

అహ్మదాబాద్, అక్టోబరు 6: దేశ రాజధాని ఢిల్లీలో రూ.6,500 కోట్ల విలువైన డ్రగ్స్ కుంభకోణం కలకలం ఇంకా సర్దుమణక ముందే.. భోపాల్లో మరో మాదకద్రవ్యాల వ్యవహారం వెలుగుచూసింది. మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్ శివార్లలోని ఓ ఫ్యాక్టరీలో రూ.1,814 కోట్ల విలువైన మెఫెడ్రోన్ (ఎండీ), దాని ముడిసరుకు భారీస్థాయిలో పట్టుబడింది. బగ్రోడా ఇండస్ట్రియల్ ఎస్టేట్లో ఉన్న ఫ్యాక్టరీలో శనివారం గుజరాత్ యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్ (ఏటీఎస్), ఢిల్లీలోని నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో సంయుక్తంగా నిర్వహించిన సోదాల్లో ఘన, ద్రవ రూపాల్లో ఉన్న 907.09 కేజీల మెఫెడ్రోన్ను స్వాధీనం చేసుకన్నట్టు అధికారులు ఆదివారం వెల్లడించారు. సోదాల సందర్భంగా అమిత్ చతుర్వేది (57), సన్యాల్ ప్రకాశ్ బానె (40) అనే ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు.

మహిళల టీ20 ప్రపంచకప్ భారత్ బోణీ

పాకిస్థాన్‌పై విజయం

మెరిసిన అరుంధతి రెడ్డి, షఫాలీ వర్మ

సెమీస్ ఆశలు సజీవం

యూఏఈ వేదికగా జరుగుతున్న ఐసీసీ మహిళల టీ20 ప్రపంచకప్‌లో భారత్ గెలుపు బోణీ చేసింది. తొలి మ్యాచ్‌లో న్యూజిలాండ్ చేతిలో ఓడిన టీమ్‌ఇండియా.. ఆదివారం పాకిస్థాన్‌పై 6 వికెట్ల తేడాతో గెలిచి సెమీస్ ఆశలను సజీవంగా ఉంచుకుంది. దుబాయ్ వేదికగా దాయాదితో జరిగిన పోరులో ఆల్‌రౌండ్ ప్రదర్శనతో ఆకట్టుకున్న హర్మన్ ప్రీత్ కౌర్ సేన.. మొదట పాకిస్థాన్‌ను నిర్ణీత ఓవర్లలో 105/8 పరుగులకే కట్టడి చేసింది. అరుంధతిరెడ్డి (3/19), స్పిన్నర్ శ్రేయాంక పాటిల్(2/12) పాక్‌ను నిలువరించారు. పాక్ జట్టులో నిదా దర్ (34 బంతుల్లో 28, 1 ఫోర్) ఫర్వాలేదనిపించింది. స్వల్ప ఛేదనే అయినప్పటికీ భారత్ దానిని 18.5 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి పూర్తి చేసింది. ఓపెనర్ షఫాలీ వర్మ (35 బంతుల్లో 32, 3 ఫోర్లు) తన సహజశైలికి భిన్నంగా ఆడగా హర్మన్‌ప్రీత్ (24 బంతుల్లో 29 రిటైర్డ్ హర్ట్, 1 ఫోర్) కెప్టెన్సీ ఇన్నింగ్స్ ఆడింది. అరుంధతికే 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది.

ఆరంభం నుంచే తడబాటు..

టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన పాక్ ఆరంభం నుంచే వికెట్లు కోల్పోయింది. భారత బౌలర్ల ధాటికి ఆ జట్టు క్రమం తప్పకుండా వికెట్లు కోల్పోయింది. రేణుకా సింగ్ వేసిన తొలి ఓవర్ ఆఖరి బంతికి ఫెరోజా ఖాతా తెరవకుండానే క్లీన్‌బౌల్ అయింది. వన్ డౌన్లో వచ్చిన సిద్రా అమిన్ (8) దీప్తి శర్మ 5వ ఓవర్‌లోబౌల్ అయి వెనుదిరిగింది. అరుంధతి ఏడో ఓవర్లో ఒమైమ సోహైల్ (3)ను ఔట్ చేయడంతో పాక్ కష్టాలు రెట్టింపయ్యాయి. శ్రేయాంక పాటిల్ వేసిన పదో ఓవర్‌లో మునీబా అలీ (17) స్టంపౌట్ అయింది. భారత బౌలర్లు కట్టుదిట్టంగా బంతులు వేయడంతో తొలి పది ఓవర్లలో ఏకంగా 38 డాట్ బాల్స్ నమోదవడం విశేషం. 13వ ఓవర్లో అలియా రియాజ్ (4) కూడా అరుంధతి బౌలింగ్‌లోనే ఎల్బీగా ఔట్ అయి డగౌట్ చేరింది. ఇన్నింగ్స్ ఆఖరి ఓవర్లో నిదాను బౌల్ చేసిన అరుంధతి మూడో వికెట్‌ను సాధించింది.

భారత్ కూడా నెమ్మదిగానే..

స్వల్ప లక్ష్యమే అయినప్పటికీ భారత్ వేగంగా పరుగులు రాబట్టలేకపోయింది. స్పిన్‌కు అనుకూలిస్తున్న దుబాయ్ పిచ్‌పై పాక్ తొలి ఓవర్ నుంచే స్పిన్నర్లను దించి భారత్ దూకుడుకు అడ్డుకట్ట వేసింది. 16 బంతులాడిన ఓపెనర్ స్మృతి మంధాన (7) ఐదో ఓవర్లోనే పెవిలియన్ చేరింది. ఆరంభం నుంచే ప్రత్యర్థి బౌలర్లపై విరుచుకుపడే షఫాలీ కూడా డిఫెన్స్‌తో పాటు సింగిల్స్‌కే ప్రాధాన్యమివ్వడంతో ఓవర్కు 5 రన్‌రేట్ కూడా నమోదుకాలేదు. 8వ ఓవర్ దాకా భారత్ ఖాతాలో ఒక్క ఫోర్ కూడా రాలేదంటే ఇన్నింగ్స్ ఎంత మందకొడిగా సాగిందో అర్థం చేసుకోవచ్చు. జెమీమా రోడ్రిగ్స్ (28 బంతుల్లో 23) తో కలిసి షఫాలీ రెండో వికెట్కు 43 పరుగులు జతచేసినా ఈ ఇద్దరూ సింగిల్స్ కే పరిమితమయ్యారు. 12వ ఓవర్లో షఫాలీ నిష్క్రమణ తర్వాత క్రీజులోకి వచ్చిన హర్మన్‌ప్రీత్ కూడా ఆచితూచి ఆడింది. 16వ ఓవర్లో రోడ్రిగ్స్ పెవిలియన్ చేరినా దీప్తి శర్మ (7 నాటౌట్) అండతో హర్మన్ టీమ్‌ఇండియాను విజయతీరాలకు చేర్చింది.

పెరగని నెట్ రన్‌రేట్..

ఈ మ్యాచ్‌లో భారత్ గెలిచినప్పటికీ పాయింట్ల పట్టికలో మాత్రం పాకిస్థాన్ తర్వాత నాలుగో స్థానంలో ఉంది. తొలి మ్యాచ్‌లో కివీస్ చేతిలో దారుణంగా ఓడటంతో భారత నెట్ రన్‌రేట్ దారుణంగా పడిపోయింది. ఇక పాక్‌తో మ్యాచ్‌లో భాగంగా ఛేదనలో భారత ఇన్నింగ్స్లో 5 ఫోర్లే నమోదయ్యాయి. టాపార్డర్ బ్యాటర్లంతా వికెట్ కాపాడుకుంటూ సింగిల్స్‌కే ప్రాధాన్యమివ్వడంతో పాక్‌పై గెలిచినప్పటికీ మన నెట్ రన్‌రేట్ (-1.127) మైనస్లోనే ఉంది. పాకిస్థాన్ (+0.555) మూడో స్థానంలో మెరుగ్గా ఉంది. సెమీస్ బెర్తును ఖాయం చేసుకోవాలంటే భారత్ రాబోయే శ్రీలంక, ఆస్ట్రేలియా మ్యాచ్‌లో భారీ విజయాలు సాధించడం అవసరం. గ్రూప్ దశలో టాప్-2లో ఉన్న జట్లే సెమీస్‌కు అర్హత సాధిస్తాయి.

సంక్షిప్త స్కోర్లు

పాకిస్థాన్: 20 ఓవర్లలో 105/8 (నిదా దర్ 28, మునీబా 17, అరుంధతి 3/19, శ్రేయాంక 2/12)

భారత్: 18.5 ఓవర్లలో 108/4 (షఫాలీ 32, హర్మన్‌ప్రీత్ 29, ఫాతిమా 2/23, ఒమైమ 1/17)

కుర్రాళ్లు కుమ్మేశారు

తొలి టీ20లో భారత్ సునాయాస విజయం

అర్ష్‌దీప్, వరుణ్ ధాటికి బంగ్లా బెంబేలు

హార్దిక్, సూర్య దూకుడు

ఈ ఏడాది పొట్టి ప్రపంచకప్ టైటిల్ గెలిచాక స్వదేశంలో ఆడిన తొలి టీ20 మ్యాచ్‌లో యువ భారత్ దుమ్మురేపింది. తమకంటే అనుభవజ్ఞులైన ఆటగాళ్లతో కూడిన బంగ్లాదేశ్‌ను 7 వికెట్ల తేడాతో చిత్తు చేసింది. మాధవరావు సింధియా నూతన క్రికెట్ స్టేడియంలో ఆదివారం జరిగిన మ్యాచ్‌లో ఆల్‌రౌండ్ ప్రదర్శన కనబరిచి మూడు మ్యాచ్ల సిరీస్‌లో 1-0 ఆధిక్యాన్ని సాధించింది. 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్', అర్ష్‌దీప్ సింగ్ (3/14), స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి (3/31) ధాటికి బంగ్లా 19.5 ఓవర్లలో 127 పరుగులకే కుప్పకూలింది. మెహిది హసన్ (35 నాటౌట్) టాప్ స్కోరర్. ఈ మ్యాచ్లో అరంగేట్రం చేసిన మయాంక్ యాదవ్ (1/21) ఆకట్టుకున్నాడు. అనంతరం స్వల్ప ఛేదనను భారత్ 11.5 ఓవర్లలోనే దంచేసింది. హార్దిక్ పాండ్యా (16 బంతుల్లో 39 నాటౌట్, 5 ఫోర్లు, 2 సిక్సర్లు), సూర్యకుమార్(29) ధనాధన్ ఇన్నింగ్స్ ఆడారు. శాంసన్ (29) ఉన్నంతసేపు మెరుపులు మెరిపించాడు.

అర్ష్‌దీప్, వరుణ్ అదుర్స్

అర్ష్‌దీప్ మొదటి ఓవర్లోనే లిటన్ దాస్ (4)ను పెవిలియన్‌కు పంపి బంగ్లా వికెట్ల పతనానికి శ్రీకారం చుట్టాడు. తన మరుసటి ఓవర్‌లో హోసేన్ ఎమోన్ (8)ను క్లీన్‌బౌల్ చేశాడు. వరుణ్ చక్రవర్తి 5వ ఓవర్లో తౌహిద్ హృదయ్ (12) రెండు ఫోర్లు బాదగా శాంతో (27) సిక్సర్ కొట్టి ఇన్నింగ్సను పునర్నిర్మించే యత్నం చేశారు. కానీ అతడే వేసిన 7వ ఓవర్లో తౌహిద్.. హార్దిక్‌కు క్యాచ్ ఇచ్చాడు. తొలి ఓవరే మెయిడిన్ వేసిన యువ పేస్ సంచలనం మయాంక్ యాదవ్ తన రెండో ఓవర్లో మహ్మదుల్లాను ఔట్ చేసి వికెట్ల ఖాతా తెరిచాడు. శాంతోను వాషింగ్టన్ సుందర్ ఔట్ చేశాడు. ఆ తర్వాత వచ్చినవారిలో మిరాజ్ ఒక్కడే కాస్త దూకుడుగా ఆడటంతో బంగ్లా ఆ మాత్రం స్కోరైనా చేయగలిగింది.

భారత్ ధనాధన్..

ఛేదనలోను భారత్ దూకుడుగా ఆరంభించింది. షోరిఫుల్ వేసిన ఇన్నింగ్స్ తొలి ఓవర్లోనే శాంసన్ రెండు బౌండరీలు సాధించాడు. రెండో ఓవర్లో మరో ఓపెనర్ అభిషేక్ శర్మ.. 6, 4, 4 తో జోరు చూపించినా దురదృష్టవశాత్తూ రనౌట్ అయ్యాడు. ఈ క్రమంలో సంజూతో జతకలిసిన సూర్య.. బంగ్లా బౌలర్లపై విరుచుకుపడ్డాడు. అరంగేట్రం మ్యాచ్ ఆడుతున్న తెలుగు కుర్రాడు నితీశ్‌రెడ్డి (16 నాటౌట్)తో జతకలిసిన హార్దిక్ పాండ్యా.. ఫోర్లు, సిక్సర్లతో చెలరేగడంతో 49 బంతులు మిగిలుండగానే భారత్ గెలిచింది.

అనుభూతినిచ్చిన సినిమా

విశ్వం' సినిమాలో అన్నీ వైవిధ్యంగా ఉంటాయి. ముఖ్యంగా నా పాత్ర కొత్తగా ఉంటుంది. ఛాలెంజ్‌గా తీసుకొని ఈ పాత్ర చేశాను. శ్రీనువైట్ల డైరెక్షన్ డిఫరెంట్‌గా ఉంటుంది. నా పాత్రని చాలాస్టైలిష్ గా డిజైన్ చేశారాయన. ఆయన డెడికేషన్‌కి ఎవరైనా హ్యాట్సాఫ్ చెప్పాల్సిందే. ఈ సినిమాలో చాలా పాత్రలుంటాయి. అందరినీ మోటివేట్ చేయడమంటే సామాన్యమైన విషయం కాదు. శ్రీనువైట్ల వల్లే ఈ సినిమాలో బాగా నటించగలిగాను. ముఖ్యంగా ట్రైన్ ఎపిసోడ్ సినిమాలో హైలైట్ గా ఉంటుంది.' అని కథానాయిక కావ్య థాపర్ అన్నారు. గోపీచంద్ సరసన ఆమె నటించిన చిత్రం 'విశ్వం'. శ్రీనువైట్ల దర్శకుడు. ఈ సందర్భంగా కావ్య ఆదివారం విలేకరులతో ముచ్చటించింది. ' ముందుగా ఈ సినిమాను చిత్రాలయా బ్యానర్ స్టార్ట్ చేసింది. ఆ తర్వాత ప్రతిష్టాత్మక పీపుల్ మీడియా ఫ్యాక్టరీ సంస్థ భాగం అయ్యింది. దాంతో సినిమా రేంజ్ పెరిగింది. నిర్మాణ విలువలు చాలా హైప్లో ఉంటాయి. రేపు థియేటర్లో మీరే చూస్తారు.' అని తెలిపింది కావ్య థాపర్. 'గోపీచంద్ చాలా కామ్ గోయింగ్. సెట్లో తన పనేదో తాను చేసుకుంటారు. ఆయన నుంచి చాలా విషయాలు నేర్చుకున్నాను. నటిగా నాకు గొప్ప అనుభూతి కలిగించిన సినిమా 'విశ్వం' ' అని కావ్యాథాపర్ చెప్పారు.

ఫ్యాషన్ పేరుతో శరీరాన్ని చూపించడం నాకు ఇష్టం లేదు

'కళ్యాణం కమనీయం'తో తెలుగు తెరకు పరిచయమైన నటి ప్రియా భవానీ శంకర్. కోలీవుడ్లో వరుస సినిమాలు చేస్తోన్న ఆమె తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. తన తదుపరి సినిమా 'బ్లాక్'ను ఉద్దేశించి మాట్లాడారు. గ్లామర్ రోల్స్ పోషించడంపై ఒకింత అసహనం వ్యక్తం చేశారు. ఫ్యాషన్ పేరుతో శరీరాన్ని చూపించడం తనకు ఇష్టం లేదన్నారు. ''నా శరీరాన్ని ఒక వస్తువుగా భావించను. ప్రేక్షకులను రప్పించడం కోసం గ్లామర్గా కనిపించడం నాకు నచ్చదు. అలాంటి వాటిని అంగీకరించను. కెరీర్ పరంగా ఎప్పుడైనా వెనక్కి తిరిగి చూసుకుంటే ఏ విషయంలోనూ బాధపడకూడదనుకుంటా. అందుకు అనుగుణంగానే ఆలోచించి నిర్ణయాలు తీసుకుంటా. నెగెటివ్ రోల్ చేయడానికీ వెనుకాడను. ఎందుకంటే అది నా వృత్తి. అలాగే, ఒక హీరోయిన్గా ఫ్యాషన్ పేరుతో కొన్నింటిని ప్రమోట్ చేయలేను'' అని ఆమె చెప్పారు. గ్లామర్ రోల్స్ను ఉద్దేశించి ఆమె ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఇది తొలి సారి కాదు. గతంలోనూ ఆమె తన అసంతృప్తి వ్యక్త పరిచారు. ''ఫేమ్ సొంతం చేసుకోవడానికి గ్లామర్ అనేది షార్ట్ కట్ అని కొంతమంది భావిస్తుంటారు. నిజం చెప్పాలంటే అది చాలా కష్టమైన పని. దానిని నేను సౌకర్యవంతంగా భావించలేను. అదీకాక ప్రేక్షకులు నన్ను గ్లామర్ పాత్రల్లో చూడటానికి ఇష్టపడరు'' అని చెప్పారు. 'బ్లాక్' విషయానికి వస్తే.. జీవా హీరోగా నటించిన ఈచిత్రానికి బాలసుబ్రమణి దర్శకత్వం వహించారు. హారర్ జానర్లో ఇది తెరకెక్కింది. అక్టోబర్ 11న విడుదల కానుంది.

దసరాకి ముహూర్తం

ఇటీవలే 'సరిపోదా శనివారం'తో మరో విజయాన్ని ఖాతాలో వేసుకున్నారు కథానాయకుడు నాని. ప్రస్తుతం 'హిట్ 3' చిత్రీకరణతో తీరిక లేకుండా గడిపేస్తున్నారు. ఇప్పుడాయన మరో కొత్త చిత్రానికి శ్రీకారం చుట్టేందుకు సిద్ధమయ్యారు. నాని - శ్రీకాంత్ ఓదెల కలయికలో ఎస్ఎల్వీసీ సినిమాస్ పతాకంపై ఓ సినిమా రూపొందనున్న సంగతి తెలిసిందే. 'దసరా' విజయం తర్వాత వీళ్ల కాంబోలో వస్తున్న రెండో చిత్రమిది. ఇది విజయదశమి సందర్భంగా ఈ నెల 12న కొబ్బరికాయ కొట్టుకోనుంది. ఈ సందర్భంగా ఈ చిత్ర అనౌన్స్‌మెంట్ వీడియోను విడుదల చేయనున్నట్లు తెలిసింది. దీనితోనే చిత్ర కథ, ఇతర వివరాలపై స్పష్టత ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. ఈసారి ఇది 'దసరా'కు మించిన యాక్షన్ కథాంశంతో రూపొందనుందని.. నాని మునుపెన్నడూ చూడని భిన్నమైన లుక్‌లో కనిపించనున్నారని ప్రచారం సాగుతోంది.

మొదట్లో బాధపడ్డా.. ఇప్పుడు అలవాటు పడ్డా



దక్షిణాదితోపాటు బాలీవుడ్‌లోనూ గుర్తింపు సాధించింది అందాలభామ ప్రియమణి. ప్రస్తుతం ఆమె సినిమాలు, సిరీస్, టీవీ ప్రోగ్రామ్స్‌తో బిజీ బిజీగా ఉన్నది. ఈ సందర్భంగా ఆమె ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో తన వ్యక్తిగత విషయాల గురించి మాట్లాడింది. 'నేను మతాంతర వివాహం చేసుకున్నాను. దాంతో నాపై వచ్చినన్ని ట్రోల్స్ ఎవరి మీదా రాలేదు. నేనేదో దేశద్రోహం చేసినట్టు రెచ్చిపోయి మరీ కామెంట్లు పెట్టేవారు. మనసులు కలవడానికి కులమతాలు అడ్డుకావు. ముస్తాఫా రాజ్ నాకెంతోకాలంగా తెలుసు. మా అభిప్రాయాలు, అభిమతాలు కలిశాయి. పెద్దల అంగీకారం లభించింది. ఎనిమిదేండ్ల క్రితం ఇద్దరం పెళ్లితో ఒకటయ్యాం. ఈ రోజుకు కూడా మా పెళ్లి విషయంలో ట్రోల్స్ వస్తూనే ఉన్నాయంటే నమ్ముతారా!? మొదట్లో ఈ ట్రోల్స్ వల్ల బాధపడేదాన్ని. ఇప్పుడు అలవాటు పడిపోయా.' అంటూ చెప్పుకొచ్చింది ప్రియమణి. 'జవాన్'తో గత ఏడాది ప్రేక్షకుల్ని పలకరించింది ప్రియమణి. ఈ ఏడాది ఆమె నటించిన మైదాన్, ఆర్టికల్ 370 చిత్రాలు పెద్దగా ఆడలేదు. ఓటీటీలో విడుదలైన 'భామాకలాపం 2'కు మాత్రం మంచి స్పందన వస్తున్నదని మేకర్స్ చెబుతున్నారు.

Printed and Published by **VUPPARI RAMESH KUMAR** on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500037.Telangana state and Published From : Samrat Complex, Block A , Flat No : 8A, Saifabad, OPP : A G Office, Beside: Aranya Bhavan, Hyderabad, Pin : 500004, Telangana State, **EDITOR: VUPPARI RAMESH KUMAR**. **RNI Reg No.TELTEL/2016/72952**.